TJ99 NEWS
అనుక్షణం జనం కోసం

WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epapertelugujyothidaily.in
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు నపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రదించగలరు
సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 52 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | ఆదివారం 28 జూన్ 2026 | పేజీలు : 6 | వెల: 4-00
PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM



## రూ.500 ఖర్చు చేసినా
# సంచి నిండట్లే

- మార్కెట్‌లో ఏది కొందామన్నా పిరమే!
- రాష్ట్రంలో పెరిగిన నిత్యావసరాల ధరలు
- ఆదాయాన్ని మించి పెరుగుతున్న ఖర్చులు
- సామాన్యులపై తీవ్ర ప్రభావం

హైదరాబాద్

ఇటీవల కాలంలో మార్కెట్‌లో ధరలు చూస్తుంటే సామాన్య ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఓ వైపు ఇంధన ధరలు మండుతుండగా, మరోవైపు కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇలా ధరలు పెరగడంతో సామాన్యులపై తీవ్ర ప్రభావం పడుతోంది. సన్నబియ్యం, కోడి గుడ్లు, కూరగాయల ధరలు పెరిగి నెలవారీ ఖర్చులు ఎక్కువయ్యాయని వినియోగదారులు పేర్కొంటున్నారు. ఆదాయం పెరగకున్నా, ఖర్చులు పెరగడంతో ఇంటి బడ్జెట్ పూర్తిగా మారుతోందని వాపోతున్నారు. రాష్ట్రంలో ఎన్నో కుటుంబాలుండగా ఇందులో మెజారిటీ ప్రజలపై ధరల భారం పడుతోంది. రోజువారీ - మిగతా3లో

## మూసీ నిర్వాసితులకు
# డబుల్ బెడ్‌రూం

- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం
- మూసీ రివర్ ఫ్రంట్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష
- మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని ఆదేశం
- భూసేకరణ ఆసక్తి ఉన్నవాళ్లకు టీడీఆర్ ఇవ్వాలి.. లేదా పరిహారం చెల్లించాలని సూచన



హైదరాబాద్

మూసీ రివర్‌బెడ్‌లో నివసిస్తున్న వారికి మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టు కింద డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు కోసం భూములిచ్చేందుకు ముందుకు వచ్చే వారికి టీడీఆర్ (ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్) లేదా ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం చెల్లించాలని సూచించారు. మూసీ తొలి దశ అభివృద్ధిపై మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో శుక్రవారం రాత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం రక్షణ శాఖ నుంచి తీసుకుంటున్న భూముల్లో ఉన్న నిర్మాణాల్ని రాష్ట్ర ప్రభుత్వమే తరలించేలా చర్యలు చేపట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు లక్ష్యాలు, చేపట్టబోయే అభివృద్ధి పనులు, భవిష్యత్‌లో రూపురేఖలను ప్రజలకు - మిగతా3లో



## చిరకాల స్నేహాన్ని మరింత బలోపేతం చేసే చర్చల కోసం ఎదురుచూస్తున్నాను

- సీషెల్స్ పర్యటనకు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ
- మూడు రోజుల పాటు ఆ దేశంలో పర్యటించనున్న ప్రధాని
- కీలక అంశాలపై చర్చలు జరిపే అవకాశం
- భద్రత, శ్రేయస్సును పెంపొందించడానికి భారత్, సీషెల్స్ కలిసికట్టుగా కృషి చేస్తాయి



## ఇది యువత భవిష్యత్తును దొంగిలించడమే

- నీట్ పేపర్ లీక్‌పై రాహుల్ గాంధీ ఫైర్
- దేశంలోని విద్యా వ్యవస్థను దోపిడీ వ్యవస్థగా మార్చేశారన్న కాంగ్రెస్ అగ్రనేత
- ప్రశ్నాపత్రాల లీక్ వల్ల యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందన్న రాహుల్
- నీట్ ప్రశ్నపత్రాల సెట్‌ను రూ.1.5 కోట్లకు ఒప్పందం కుదిరినట్లు గుర్తించిన పోలీసులు

## రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవలు

- గుజరాత్‌లో భారత్ ట్యాక్సీ సేవలను అధికారికంగా ప్రారంభించిన కేంద్రమంత్రి
- రాబోయే రెండేళ్లలో దేశంలోని 500కు పైగా నగరాలకు సేవలు విస్తరించనున్నట్లు ప్రకటన
- ఈ జులై 31 లోపు ఏడు ప్రధాన నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభం కానున్నట్లు వెల్లడి
- డ్రైవర్లను భాగస్వాములుగా చేసే సహకార నమూనాతో ఈ ప్లాట్‌ఫామ్ పనిచేస్తుందన్న అమిత్ షా
- 'సహకారం ద్వారానే శ్రేయస్సు' అనే ప్రధాని మంత్రాన్ని సాకారం చేస్తున్నట్లు వ్యాఖ్య




## రీసెర్చ్ పేపర్ల ఉపసంహరణ

- ప్రపంచంలో చైనా తర్వాత భారత్ రెండో స్థానం
- ఉపసంహరణలో గ్లోబల్ టాప్ 10 జాబితాలో ఆరు భారత యూనివర్సిటీలు
- చెన్నై అన్నా యూనివర్సిటీకి తొలి స్థానం, హైదరాబాద్ జేఎన్‌టీయూకు ఐదో ర్యాంక్
- నాణ్యతను పక్కనపెట్టడమే ప్రధాన కారణం



## ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ సైజుపై
# పరిమితులు

- ముందుకు 3 అడుగులు చుట్టూ ఒక అడుగే
- ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ సైజుపై ప్రభుత్వం కీలక ఉత్తర్వులు
- ఇళ్ల స్లాబు 500 నుంచి 750 చదరపు అడుగులు మాత్రమే ఉండాలని జీవో
- లబ్ధిదారులు అప్పుల పాలవుతున్నారని గుర్తించిన గృహ నిర్మాణ సంస్థ
- ఉత్తర్వులు జారీ చేసిన గృహనిర్మాణ శాఖ కార్యదర్శి



హైదరాబాద్

తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వ్యయం లబ్ధిదారులకు భారంగా మారకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇళ్ల స్లాబ్ పరిమాణంపై పరిమితులు విధిస్తూ శనివారం నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. పేద లబ్ధిదారులు అనవసరపు ఖర్చులతో అప్పుల పాలు కాకుండా చూడటమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ విస్తీర్ణంపై ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఇందిరమ్మ ఇళ్ల స్లాబు 750 చదరపు అడుగులకు మించరాదని గృహ నిర్మాణ శాఖ స్పష్టం చేసింది. ముందు వైపు 3 అడుగులు, మిగతా వైపు ఒక అడుగు మాత్రమే ముందుకు రావాలని తెలిపింది. ఇంట్లోకి ఎండ, వర్షం రాకుండా అవసరమైతే సజ్జలు - మిగతా3లో



## నిజమైన శివసైనికులు నాతోనే ఉన్నారు

- రెబల్ ఎంపీలపై ఉద్ధవ్ ఠాక్రే ఫైర్?
- తిరుగుబాటు ఎంపీలపై ఉద్ధవ్ ఠాక్రే ఘాటు వ్యాఖ్యలు
- తిరుగుబాటు ఎంపీల నియోజకవర్గాల్లో పర్యటించనున్నట్లు ప్రకటన
- రూ.50 కోట్లకు ఎంపీ అమ్ముడుపోయారని సంజయ్ దేశ్‌ముఖ్‌పై ఆరోపణలు

## వీబీజీ రామ్‌జీ చట్టాన్ని
# అంగీకరించేది లేదు

- వీబీజీ రామ్‌జీ చట్టాన్ని అంగీకరించేది లేదు, అవసరమైతే సుప్రీంకు వెళ్తాం
- వీబీ-జీ రామ్ జీ పథకంపై కేబినెట్ సబ్ కమిటీ సమావేశం
- వీబీ-జీ రామ్ జీ పథకంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని యోచన
- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం



హైదరాబాద్

వీబీ-జీ రామ్ జీ చట్టాన్ని యథాతథంగా అంగీకరించేది లేదని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కేరళం, కర్ణాటకతో పాటు ఇతర రాష్ట్రాలతో కలిసి ఉమ్మడి పోరాటం చేస్తామని, అవసరమైతే సుప్రీంకోర్టును ఆశ్రయించే అంశం ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి వెల్లడించారు. రైతులు, వ్యవసాయ కూలీలకు నష్టం చేసే ఈ చట్టానికి తెలంగాణ ప్రభుత్వం తలవంచేది లేదని, అవసరమైతే ప్రత్యేక రాష్ట్ర ఉపాధి హామీ పథకం తీసుకొస్తామని స్పష్టం చేశారు. జులై 2న జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో సమగ్రంగా చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన వెల్లడించారు. - మిగతా3లో



## కేంద్ర మంత్రికి రూ.99 లక్షల సబ్సిడీ..

- సొంత శాఖ నుంచే లబ్ధిపై వివాదం!
- ఇదో కొత్త తరహా అవినీతి అంటూ విపక్షాల తీవ్ర విమర్శ
- తాను రైతునేనని, 2018లోనే దరఖాస్తు చేసుకున్నానని మంత్రి వివరణ
- కోటి రూపాయలు మంజూరు చేయించుకోవడమేమిటని గెహ్లాట్ విమర్శలు

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక


# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆపాలి.





**తెలుగు జ్యోతి జీబఅవ 27 హైద్రాబాద్ :**

రూ.12 వేల కోట్ల పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలిఎస్సీ, ఎస్టీ విద్యార్థుల హక్కులను పరిరక్షించడంలో ప్రభుత్వం విఫలమైంది: డీజీవైఎస్ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన సుమారు రూ.12,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసి వేలాది మంది విద్యార్థుల విద్యాభవిష్యత్తును కాపాడాలని ఎస్సీ, ఎస్టీ విద్యార్థి యువజన సంఘం (డీజీవైఎస్) రాష్ట్ర కో-ఆర్డినేటర్ సర్దార్ సింగ్ డిమాండ్ చేశారు.హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్య హక్కు చట్టం అమలులో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టినా విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ఆశించిన పురోగతి కనిపించడం లేదన్నారు. రాష్ట్రానికి ఇప్పటికీ పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రి లేకపోవడం విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో వేలాది మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కళాశాలల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సర్టిఫికెట్లు నిలిపివేయడం, పరీక్షలు, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే తీసుకోవాల్సిన చర్యలను ఆయన ఈ విధంగా వివరించారు:ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి అడ్మిషన్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలి. ప్రైవేట్ కళాశాలలు, హాస్టళ్లలో వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించాలి. కళాశాలల్లో కుల వివక్షకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రత్యేక క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లు నిర్వహించాలి. ప్రైవేట్ విశ్వవిద్యాలయాలపై సమర్థవంతమైన నియంత్రణ వ్యవస్థను అమలు చేయాలి. విద్యార్థుల సంక్షేమం కోసం హాస్టళ్లలో విద్యాశాఖ, హోంశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి.రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థల మౌలిక సదుపాయాలు, ప్రయోగశాలలు, ఆధునిక సాంకేతిక వనరులు ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదని ఆయన అన్నారు. ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలను ప్రముఖ విద్యాసంస్థలకు దీటుగా అభివృద్ధి చేసి నాణ్యమైన విద్య అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు.విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేయడం, ఉద్యమాలను అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొంటూ, సమస్యలను అణచివేయడం కాకుండా పరిష్కరించే దిశగా ప్రభుత్వం ముందుకు రావాలని సూచించారు.ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల విద్యా హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో డీజీవైఎస్ నాయకులు, విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.

# యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్..



ప్రజా షెల్టర్స్, మియాపూర్‌లో 400 మందికి పైగా ఉచిత వైద్య సేవలు మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ సౌజన్యంతో




**తెలుగుజ్యోతి మియాపూర్, జూన్ 17:**

సమాజ సేవే లక్ష్యంగా నిరంతరం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ప్రజా షెల్టర్స్ కమిటీ హాల్, మియాపూర్ మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ , చైర్మన్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ వి. జగదీశ్వర్ గౌడ్ మరియు వారి తనయుడు వైభవ్ కృష్ణ లు పాల్గొన్నారు. సామాజిక సేవ పట్ల అంకితభావంతో ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావాలనే సంకల్పంతో పనిచేస్తున్న యలమంచి ఉదయ్ కిరణ్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ విశేష సేవలందిస్తున్నారు. తన సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల మన్ననలు పొందడమే కాకుండా, పలు ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డులు అందుకుని తెలంగాణకు, మియాపూర్‌కు గర్వకారణంగా నిలిచారు.యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్య, ఆరోగ్యం, యువజన అభివృద్ధి, సామాజిక సంక్షేమం వంటి అనేక రంగాల్లో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, జ్యామితి బాక్సుల పంపిణీ, వేసవిలో చలివేంద్రాల ఏర్పాటు, ఉచిత తాగునీటి పంపిణీ, వృద్ధాశ్రమాల్లో పండ్ల పంపిణీ, ఉచిత మెగా మెడికల్ క్యాంపులు, వైద్య పరీక్షలు, మందుల పంపిణీ, అనాథాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు, క్రీడా రంగం అభివృద్ధి,వికలాంగులకు అవసరమైన సామగ్రి, విద్యా సహాయం, యువతకు క్రీడా సామగ్రి, అవార్డుల పంపిణీ, వాలీబాల్, కేరమ్ బోర్డుల పంపిణీ, ఉచిత కంటి పరీక్షల శిబిరాలు, పేద విద్యార్థులకు ఫీజు సహాయం, మహిళా దినోత్సవ వేడుకలు, గ్రేస్ అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమాలు, జీహెచ్ఎంసీ కార్మికులకు ఫుడ్ డ్రైవ్, సమ్మర్ కూలింగ్ స్టేషన్ల ఏర్పాటు, అలాగే అనుబంధ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ వంటి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ సమాజంలో విశేష గుర్తింపు పొందుతోంది. ఈ ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు మియాపూర్‌కే పరిమితం కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ప్రజల ప్రశంసలు అందుకుంటూ, సామాజిక బాధ్యత, మానవతా విలువలు, ప్రజా సంక్షేమానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథి వి. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం గొప్ప సేవా కార్యక్రమమని, యలమంచి ఉదయ్ కిరణ్ సామాజిక సేవలో ముందుండటం అభినందనీయమని పేర్కొన్నారు.ఉదయ్ కిరణ్ తనకి అత్యంత సన్నిహితుడు,హృదయానికి దగ్గరైన వ్యక్తి,యువకుడు ఇలాంటి వాళ్ళు సమాజానికి ఎంతో అవసరం అని తెలిపారు.ఉదయ్ చేస్తున్న అన్ని కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తున్నాయని, చాలా మంది యువతకి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు ,యువ శక్తి ని ప్రోత్సహించడం మనందరికీ బాధ్యత అని,ఇలాంటి గొప్ప కార్యక్రమాలని చేపడుతున్న వ్యక్తికి అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య సేవలకు దూరమవుతున్న పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం గొప్ప మానవతా సేవ అని కొనియాడారు. వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స అందించేందుకు ఇలాంటి మెగా మెడికల్ క్యాంపులు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత విస్తృతంగా ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు.అనంతరం యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ, "మియాపూర్ డివిజన్ ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం. ఈ మెగా మెడికల్ క్యాంప్ ద్వారా వందలాది మందికి అవసరమైన వైద్య సేవలు అందించగలిగినందుకు ఎంతో సంతోషంగా ఉంది. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తాము. మా సేవా కార్యక్రమాలకు సహకరిస్తూ, ప్రోత్సహిస్తున్న ముఖ్య అతిథులు, వైద్యులు, వాలంటీర్లు, కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు మరియు ప్రతి ఒక్కరికీ మా ట్రస్ట్ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు" అని తెలిపారు. అలాగే మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ యాజమాన్యానికి ఉచిత వైద్య సేవలు, ఉచిత రవాణా సౌకర్యం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రజా షెల్టర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శంకర్, రెడ్డమ్మ, గోపాలకృష్ణ, శ్రీను, శ్రీనివాస్,సుబ్బ రాయుడు,విజయ్ ,వెంకట్ మరియు రామకృష్ణ ల కి తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ మెగా మెడికల్ క్యాంపులో సుమారు 400 మందికి పైగా ప్రజలు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు చేయించుకుని, నిపుణులైన వైద్యుల సలహాలు, అవసరమైన మందులు మరియు ఆరోగ్య మార్గదర్శకాలను ఉచితంగా పొందారు.ఈ కార్యక్రమంలో వీరమల్ల వీరేందర్ గౌడ్,నడిమింటి కృష్ణ,పట్వారీ శశిధర్ , రావిపాటి వెంకటేశ్వర్లు, ,గోవర్ధన్, డి.సాంబశివరావు,రాజు, రాజన్,శ్రీహరి,మూర్తి,భరత్, బాబ్జీ,సత్యనారాయణ,సత్య రెడ్డి,పద్మిని,శ్రీకాంత్,శరత్,నాని,సాంబయ్య,అశోక్,మధు, ఉదయ్,శ్రీరామ్,కార్తీక్,విజయభాస్కర్, నరేందర్ రెడ్డి, పద్మ, సాయి కృష్ణ, మోహన్ రెడ్డి, ఎంసీ రెడ్డి, కృష్ణ, షా, కేవీ రావు, శేఖర్, నవ్యశ్రీ, శ్రీనివాసులు, సత్యనారాయణ, రాజేష్, కార్తీక్, దినేష్, గిరి, సీహెచ్ సాంబయ్య, బాలమురళి, నవీన్, సాధన, తాండ్ర రామచంద్ర గౌడ్, వెంకటేష్, శివ ముదిరాజ్, ప్రవీణ్, నాగసాయి, వినోద్, వంశీ చౌదరి, వాసు కామినేని, సాయి నిఖిల్, రత్నచారి, మధు, శరత్, రాధాకృష్ణ, శివప్రసాద్, సర్దార్, కర్రి నాని, అశోక్, ఇరాన్ జగన్ రామస్వామి, కిరణ్, బండి రామకృష్ణ, సురేష్, సంజయ్, ధనరాజ్, ప్రశాంత్, సల్మాన్, ఆసిఫ్, కరీం, మణిక్, శేఖర్, ప్రసాద్, రఘు, వలభనేని నరసింహరావు, ప్రకాష్, సత్య, శేషగిరిరావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## A S రావు నగర్ లో స్వీట్ వన్ షాప్ ఘన ప్రారంభం .



**తెలుగు జ్యోతి హైద్రాబాద్ జూన్ 27;**

ఈసీఎల్ లోని ఏఎస్ రావు నగర్ దగ్గర స్వీట్ వన్ స్వీట్ షాప్ ని ప్రముఖ హీరోయిన్ అనన్య నాగల్ల గారు ప్రారంభించడం జరిగింది. ఆమెతోపాటు నిర్వాహకులు కూడా పాల్గొని షాపులో ఆఫర్స్ ఉన్నాయి చుట్టుపక్కల వాళ్ళు వచ్చి కొనుగోలు చేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు

## విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేపల్లె కుమార్ స్వామి గౌడ్ కుటుంబం



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 27**

నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేపల్లె కుమార్ స్వామి గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి విజయవాడలోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, రైతుల సంక్షేమం, మండల ప్రజల ఆయురారోగ్యాలు, అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ ఆశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు అందజేశారు. దర్శనం అనంతరం దేపల్లె కుమార్ స్వామి గౌడ్ మాట్లాడుతూ, కనకదుర్గమ్మ ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు.

## చేగూర్‌లో ఎస్ఐఆర్ ఫారాల పంపిణీ వేగవంతం చేయాలని గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, ఉపసర్పంచ్ ఆవుల మంద శివశంకర్



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 27**

నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం ఆధ్వర్యంలో శనివారం వేగవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు, పేరు మార్పు, చిరునామా సవరణ, ఇతర వివరాల సరిదిద్దుకునేందుకు అవసరమైన ఫారాలను ప్రజలకు పంపిణీ చేశారు. ప్రతి అర్హుడూ ఓటరు జాబితాలో తమ వివరాలను పరిశీలించి, ఏవైనా తప్పులు లేదా మార్పులు ఉంటే సంబంధిత దరఖాస్తు ఫారాలను సకాలంలో సమర్పించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని సర్పంచ్ మంకాల శ్రీశైలం సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గ్రామస్థులు పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆవులమంద శివశంకర్, వార్డు సభ్యుడు రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కావలి కృష్ణ, వెంకట్ చారి, గ్రామ కార్యదర్శి, బూత్ స్థాయి అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుడు లింగరం సురేష్ గౌడ్ జన్మదిన వేడుకలు ఎఫ్‌సీఎన్ వృద్ధాశ్రమంలో అన్నదానం పండ్లు పంపిణీ





తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 27

కొత్తూరు మండల పరిధిలోని ఎస్ బి పల్లి గ్రామ పంచాయతీ మాజి కోఆప్షన్ నెంబర్ లింగరం సురేష్ గౌడ్ జన్మదినాన్ని ఎఫ్‌సీఎన్ వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ కేక్ కట్ చేయించి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వార్డు సభ్యుడు నందు ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి మానవతా దృక్పథాన్ని చాటారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, సేవా కార్యక్రమాల్లో లింగరం సురేష్ గౌడ్ చురుకైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ప్రజలతో నిరంతరం మమేకమై సేవా కార్యక్రమాల్లో ముందుండే నాయకుడిగా యువతలో ఆయనకు ప్రత్యేక ఆదరణ ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల జ్ఞానేశ్వర్, రాఘవేందర్ యాదవ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్ 96లో ఏర్పాట్లపై క్షుణ్ణ పరిశీలన

**శేరిలింగంపల్లిలో ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీపై**
**ఈఆర్ఓ నారాయణ్ అమిత్ ఐఏఎస్ పర్యవేక్షణ**
**ఫారాల పంపిణీ వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు**
**పారదర్శకంగా ఎన్యుమరేషన్ ప్రక్రియ కొనసాగించాలని సూచనలు**

తెలుగుజ్యోతి,శేరిలింగంపల్లి:27 జూన్ :




శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ప్రక్రియను ఈఆర్ఓ నారాయణ్ అమిత్ ఐఏఎస్ నేరుగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి వార్డు పరిధిలోని పోలింగ్ స్టేషన్ నం. 96ను సందర్శించి, అక్కడ జరుగుతున్న ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించిన ఆయన, ఫారాల పంపిణీ సజావుగా మరియు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటర్లతో నేరుగా మాట్లాడి, వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకుని తక్షణ పరిష్కారం కల్పించాలని సూచించారు. ఎన్యుమరేషన్ ప్రక్రియలో సమన్వయం, ఖచ్చితత్వం, సామర్థ్యం పాటించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్న ఆయన, ప్రతి ఫారం కచ్చితంగా నమోదు అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని, ఎన్యుమరేషన్ ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగించే దిశగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్‌తో పాటు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

**కొత్తూరు మున్సిపల్ బీఎల్ఏ (ఎస్ఐఆర్) ఇంచార్జ్ మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్,**

షాద్ నగర్ ప్రతినిధి జూన్ 27




ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు ప్రాణాధారమని, అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావడంతో పాటు ఓటర్ల జాబితా స్వచ్ఛతను కాపాడాలని కొత్తూరు మున్సిపల్ బీఎల్ఏ (ఎస్ఐఆర్) ఇన్‌చార్జులు, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ కావాలి కృష్ణ పిలుపునిచ్చారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాల మేరకు కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జే సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్ ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం కొనసాగుతున్న నేపథ్యంలో 9, 10 బూత్‌ల పరిధిలో ఇంటింటి సర్వేను బీఎల్‌వోలతో కలిసి ప్రారంభించారు. అనంతరం శివశంకర్ గౌడ్,మున్సిపల్ బీఎల్ఏ (ఎస్ఐఆర్) ఇన్‌చార్జులుగా నియమించారు.
ఈ సందర్భంగా పాత మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో సమావేశం నిర్వహించి, బోగస్ ఓట్ల నమోదు, అర్హులైన ఓటర్ల పేర్ల తొలగింపు వంటి అంశాలపై సమీక్షించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, బీఎల్‌వోలు అందించే దరఖాస్తులను సకాలంలో పూర్తి చేసి అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.ఓటర్ల వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే వెంటనే సరిదిద్దుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండాగూడెం సుదర్శన్ గౌడ్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ, కాంగ్రెస్ నాయకులు దేవేందర్ ముదిరాజ్, కమ్మరి జనార్ధన్ చారి, మాజీ సర్పంచ్ జగన్, మాజీ సర్పంచ్ కావలి కృష్ణ , ఎస్సీ సెల్ తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలకమర్రి నరసింహ, వన్నాడ శివశంకర్ గౌడ్, భరత్ గౌడ్, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, శివ, చింత సాయి తేజేశ్వర్, అంజి నాయక్, కొండారెడ్డి సుమన్, నరసింహ గౌడ్, హస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు మున్సిపాలిటీలో షాద్నగర్ ట్రాఫిక్ సిఐ శంకరయ్య ఆదేశాల మేరకు

**ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు షాద్‌నగర్ రూరల్ ట్రాఫిక్ ఎస్సై వెంకటేష్**

తెలుగు జ్యోతి న్యూస్ ఓషాద్ నగర్ ప్రతినిధి జూన్ 27




కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని వై జంక్షన్ వద్ద షాద్‌నగర్ రూరల్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై జరిమానాలతో పాటు కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్సై వెంకటేష్ స్పష్టం చేశారు.తనిఖీల సందర్భంగా ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ, మద్యం లేదా ఇతర మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపడం తీవ్రమైన నేరమని హెచ్చరించారు. అతివేగంగా వాహనాలు నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించడం ప్రమాదాలకు దారితీస్తుందని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు సహా నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, పాదచారులకు ప్రాధాన్యత ఇస్తూ జీబ్రా క్రాసింగ్ వద్ద వాహనాలను నిలిపి సహకరించాలని కోరారు.అలాగే డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ వంటి వాహన పత్రాలను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో ట్రాఫిక్ ఏఎస్ఐ రవీందర్, ట్రాఫిక్ కానిస్టేబుల్స్ మురళీకృష్ణ, సంతోష్ తదితర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకమ్మగూడలో ఎస్ఐఆర్ ప్రత్యేక డ్రైవ్



**ఇంటింటికీ ఓటరు ఫారాల పంపిణీ.. అర్హులంతా నమోదు చేసుకోవాలి**
**గ్రామ సర్పంచ్ గొర్లపల్లి అశోక్ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 27

నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గొర్లపల్లి అశోక్ ఆధ్వర్యంలో ముమ్మరంగా నిర్వహించారు. ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు ఇంటింటికీ వెళ్లి కొత్త ఓటరు నమోదు, పేరు మార్పు, చిరునామా సవరణ, ఇతర వివరాల సరిదిద్దుకునేందుకు అవసరమైన దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రజలు తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, ఏవైనా తప్పులు లేదా మార్పులు ఉంటే వెంటనే సంబంధిత ఫారాలను నింపి సమర్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకుని ప్రజాస్వామ్య బలోపేతానికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ వడ్డే యాదగిరి, వార్డు సభ్యులు గుండాల శ్రీనివాస్, తీగపూర్ సునీత రాజు, గొర్లపల్లి సప్న విజయ్, ఎర్రమొల జగన్, గుండాల మనీలా రవి, చిర్ర నరసింహులు, గ్రామ కార్యదర్శి రామకృష్ణ, కారోబార్ ఉప్పు సిద్దు, రాజయ్య, గణేష్, యాదయ్యతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారి సన్నిధిలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు



తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 27



మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు.

# ప్రతి ఓటరు వివరాలు బీఎల్‌వోలకు తప్పనిసరిగా అందజేయాలి

**ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ప్రక్రియలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి**
**సిద్దాపూర్‌తో పాటు పలు గ్రామాల్లో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 27




ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ఎన్యుమరేషన్ ప్రక్రియను విజయవంతం చేయడంలో ప్రతి ఓటరు బాధ్యతాయుతంగా వ్యవహరించి తమ పూర్తి వివరాలను బీఎల్‌వోలకు అందజేయాలని కాంగ్రెస్ పార్టీ కొత్తూరు మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి కోరారు.శనివారం కొత్తూరు మండలంలోని సిద్దాపూర్, చింతగట్టు తాండ, కొడిచెర్ల, కొడిచెర్ల తాండ, ఇములనర్వ, ఎస్‌బీ పల్లి గ్రామాల్లో ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనసాగుతున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు సైతం భాగస్వాములై ఓటర్లలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎల్లారం శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ఇప్పటికే మ్యాపింగ్ అయిన ఓటర్లు తమ వివరాలను పూర్తిగా పరిశీలించి, అవసరమైన సవరణలు చేసి, సంతకంతో పాటు ఫోటో జతచేసి బీఎల్‌వోలకు అందజేయాలని సూచించారు. మ్యాపింగ్ కాని ఓటర్లు కూడా 2002 ఓటరు జాబితాలో తమ పేరును నిర్ధారించుకుని ఎన్యుమరేషన్ ఫారాన్ని పూర్తిగా నింపి సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణకు ఈ ప్రక్రియ ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్, సర్పంచ్ కొర్ర శాంతి విష్ణు నాయక్, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు రవికుమార్ గుప్తా, కొర్ర రవి, బాబు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# అమిన్ పూర్ లింగంపల్లి రహదారి అస్తవ్యస్తం





**కేజీఆర్ చౌరస్తాలో ప్రతిరోజూ ట్రాఫిక్ నరకం**
**రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోవడంతో**
**వేలాది మంది ప్రయాణికుల అవస్థలు**
**అత్యవసర సేవలకూ ఆటంకం వెంటనే**
**చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్**

పటాన్‌చెరు, జూన్ 24 తెలుగు జ్యోతి మన్నె ప్రసాద్

అమీన్‌పూర్ నుంచి బీరంగూడ మీదుగా లింగంపల్లి వెళ్లే ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమైనప్పటికీ మధ్యలోనే నిలిచిపోవడంతో వేలాది మంది ప్రజలు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కేజీఆర్ చౌరస్తా వద్ద వాహనాల బారులు... గంటల తరబడి నిరీక్షణ.**

ఉదయం కార్యాలయాలు, పాఠశాలల సమయం, సాయంత్రం ఉద్యోగులు తిరిగి వచ్చే వేళ కేజీఆర్ చౌరస్తా నుంచి లింగంపల్లి సర్కిల్ వరకు భారీగా ట్రాఫిక్ నిలిచిపోతోందని స్థానికులు చెబుతున్నారు. స్కూల్ బస్సులు, ఉద్యోగులు, వ్యాపారులు, సాధారణ ప్రయాణికులు గంటలపాటు ట్రాఫిక్‌లోనే గడపాల్సి వస్తోందని వాపోతున్నారు.

**విస్తరణ పనులు ఎక్కడ ఆగాయో అక్కడే...**
**ముందుకు కదలని ప్రాజెక్టు**

రోడ్డు విస్తరణ పేరుతో పనులు ప్రారంభించినప్పటికీ, కొంత మేర పనులు చేసి నిలిపివేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో రహదారి మరింత ఇరుకుగా మారి ట్రాఫిక్ సమస్య పెరిగిందని వారు పేర్కొంటున్నారు. పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.ట్రాఫిక్ రద్దీ కారణంగా అంబులెన్స్‌లు సహా అత్యవసర సేవల వాహనాలు కూడా సమయానికి వెళ్లలేకపోతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రాణాపాయ పరిస్థితుల్లో ఆలస్యం జరగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ట్రాఫిక్ నియంత్రణపై స్థానికుల ఆందోళనపీక్ అవర్స్‌లో ట్రాఫిక్ నియంత్రణకు తగిన సిబ్బంది కనిపించడం లేదని స్థానికులు చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో ప్రజలే స్వచ్ఛందంగా వాహనాలను క్రమబద్ధీకరించే పరిస్థితి ఏర్పడుతోందని వారు పేర్కొన్నారు. నిలిచిపోయిన రోడ్డు విస్తరణ పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలి. కేజీఆర్ చౌరస్తా వద్ద శాశ్వత ట్రాఫిక్ పోలీస్ పోస్టు ఏర్పాటు చేయాలి. ఉదయం, సాయంత్రం పీక్ అవర్స్‌లో అదనపు ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలి. అత్యవసర సేవల వాహనాల రాకపోకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి.

**"ఇప్పటికైనా స్పందించండి**

ఈ సమస్యపై సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అమీన్‌పూర్, బీరంగూడ, సాయి విల్లాస్, లింగంపల్లి ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు. రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయడంతో పాటు ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## కొత్తూరులో నారాయణగూడ కాలనీలో భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతం పాల్గొన్న మాజీ ఎంపీటీసీ మాదారం అనురాధ కృష్ణ గౌడ్



తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 27

కొత్తూరు మున్సిపల్ కేంద్రంలోని నారాయణగూడ కాలనీలో బండారు శ్రీలత, వెంకట సురేష్ బాబు ఆధ్వర్యంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పుణ్యకార్యానికి స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీ మాదారం అనురాధ కృష్ణ గౌడ్, మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహా గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్ సోమ్లా నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పేపర్ యాదయ్య గౌడ్, ఉట్‌పల్లి నరసింహా గౌడ్, వెంకటేష్, శ్రీను ముదిరాజ్,తో పాటు కాలనీకి చెందిన భక్తులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# మలబార్ లో "నువా" న్యాచురల్ డైమండ్ ఆభరణాల ఆవిష్కరణ




తెలుగు జ్యోతి జూన్ 27 హైద్రాబాద్

ప్రకృతి అద్భుత సృష్టుల స్ఫూర్తితో రూపొందిన 'నువా' న్యాచురల్ డైమండ్ ఆభరణాల కలెక్షన్ను మలబార్ గోల్డ్ డైమండ్స్ కూకట్ పల్లి కే పి హెచ్ బి స్టోరీలో స్టోర్ హెడ్ ఇర్ఫాన్, మేనేజర్ నజీర్, మార్కెటింగ్ మహేందర్, వినియోగదారులు అమృత, అనిత, నికిత, అనూష, సహస్ర, మలబార్ సిబ్బంది తో కలిసి ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణపై స్టోర్ హెడ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ "మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని నిశ్శబ్దంగా ఆకారమిస్తున్న ప్రకృతి యొక్క సూక్ష్మ నిర్మాణాలు, ఆకృతులు మరియు వివరాల అందాన్ని వేడుక చేసుకోవడమే ఈ కలెక్షన్ ప్రధాన ఉద్దేశ్యం. నువా ద్వారా ఆ సహజ సౌందర్యాన్ని ఆధునిక న్యాచురల్ డైమండ్ ఆభరణాల కలెక్షన్గా మలచాలని మేము కోరుకున్నాము. ఇది సొగసైనదిగా ఉండటంతో పాటు వివిధ సందర్భాలకు అనువుగా, నేటి మహిళల జీవనశైలికి సరిపోయేలా ఉండాలనేది మా లక్ష్యం. ప్రతి ఆభరణం అత్యుత్తమ హస్తకళను మరియు సహజ విలాసాన్ని సమతుల్యం చేస్తూ, తరతరాల పాటు ఆస్వాదించదగిన విధంగా రూపొందించబడింది." సరళమైన విలాసాన్ని మరియు అర్థవంతమైన డిజైన్ ను అభినందించే మహిళల కోసం ఈ కలెక్షన్ రూపొందించబడింది. ప్రకృతిలో కనిపించే సమతుల్యత మరియు సామరస్యం ఈ డిజైన్లకు ప్రేరణగా నిలిచి, సూక్ష్మ వివరాలు మరియు బలమైన దృశ్య ప్రభావాన్ని సమన్వయం చేస్తూ ఆధునిక న్యాచురల్ డైమండ్ ఆభరణాలకు ప్రత్యేక గుర్తింపును అందిస్తుంది. నువా ద్వారా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తన న్యాచురల్ డైమండ్ పోర్ట్ఫోలియోను మరింత బలోపేతం చేస్తోంది. హస్తకళా నైపుణ్యం, డిజైన్ ఆవిష్కరణ మరియు సమకాలీన విలాసాన్ని సమన్వయం చేసే ఈ కలెక్షన్, కాలాతీతమైన ప్రకృతి ప్రేరణలపై ఆధారపడి రూపొందించబడిందని అన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు అండగా నాయి బ్రాహ్మణ సంఘం కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల అందజేత



పటాన్చెరు జూన్ 27 తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నే ప్రసాద్

అమీన్‌పూర్, కిష్టారెడ్డిపేట్: కుల ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో ఇంటర్మీడియట్ విద్యార్థుల అడ్మిషన్లు నిలిచిపోయిన విషయం తెలుసుకున్న కిష్టారెడ్డిపేట్ పటేల్‌గూడెంకు చెందిన నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నాగరాజుఆధ్వర్యంలో ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అవసరమైన కుల ధ్రువీకరణ పత్రాలు మరియు ఆదాయ ధ్రువీకరణ పత్రాలు. పొందేలా సహాయం చేసి, వారి అడ్మిషన్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఈ సేవా కార్యక్రమంలో శ్రీకాంత్, భాస్కర్, బసవరాజు, గణేశ్వర్తదితరులు పాల్గొని తమ సహకారం అందించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ, ఏ విద్యార్థికైనా విద్యకు సంబంధించిన ఎలాంటి సహాయం అవసరమైనా నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను. విద్యార్థుల భవిష్యత్తు కోసం మా వంతు సేవలు నిరంతరం కొనసాగిస్తాం అని తెలిపారు.


# ఎం.ఏ. నగర్, స్టాలిన్ నగర్ నీటి సమస్యపై ఎమ్ సి పి ఐ (యు ) ఆధ్వర్యంలో జి ఎమ్ కు వినతి




తెలుగుజ్యోతి మియాపూర్:27 జూన్ :

మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎం.ఏ. నగర్, స్టాలిన్ నగర్ కాలనీలలో ప్రజలు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్నారని, శాశ్వత పరిష్కారంగా ప్రత్యేక రిజర్వాయర్ నిర్మించాలని కోరుతూ ఎమ్ సి పి ఐ (యు ) మియాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు హెచ్ ఎమ్ డౌబ్ల్యూ ఎస్ ఎస్ బి నార్త్ ట్యాంక్ డివిజన్, హఫీజ్‌పేట్ జి ఎమ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అత్యధిక జనాభా నివసించే బస్తీలకు మొదట నీటిని సరఫరా చేసి, ఆ తర్వాతే కమర్షియల్ ఏరియాలు, తక్కువ జనసాంద్రత ఉన్న ప్రదేశాలకు సరఫరా చేయాలని కోరారు. పేద ప్రజల తాగునీటి హక్కును కాపాడాలని విజ్ఞప్తి చేశారు. వినతిపై జి ఎమ్ సానుకూలంగా స్పందించారని, సదరు ప్రాంతాలను స్వయంగా సందర్శించి తగు చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో నీటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: పార్టీ రాష్ట్ర నాయకురాలు కుంభం సుకన్య, అంగడి పుష్ప, డివిజన్ సహాయ కార్యదర్శి పల్లె మురళి, ఎం.ఏ. నగర్ కమిటీ శాఖ సభ్యులు వెంకటాచారి, ఇంద్ర, అమీనా బేగం, స్థానిక బస్తీ వాసులు వేణుగోపాల్ రెడ్డి, జగదీష్, బాల్కొండయ్య, పావని, వీరమణి, ఎన్. లక్ష్మి తదితరులు సుమారు 30 మంది పాల్గొన్నారు.

**ఇట్లు**
**పల్లె మురళి, డివిజన్ సహాయ కార్యదర్శి**
**ఎమ్ సి పి ఐ (యు ) మియాపూర్ డివిజన్ కమిటీ**



భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)
Marxist Communist Party of India (United) MCPI (U)
మియాపూర్ డివిజన్ కమిటీ

తేది: 27/6/2026

శ్రీయుత గౌరవనీయులైన జి.యమ్., GM, HMWSSB, నార్త్ ట్యాంక్, హఫీజ్‌పేట్ డివిజన్.

మియాపూర్ రెవెన్యూ పరిధిలోని ముజఫర్ అహ్మద్‌నగర్, స్టాలిన్‌నగర్ లలో నీటి కొరత పరిష్కరించుట కొరకు విజ్ఞప్తి.

అయ్యా !

[illegible]

## బుగ్గోనీగూడ గ్రామ మొక్కలతోనే పచ్చని గ్రామం సాధ్యం గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ్య




తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 27

నందిగామ మండల పరిధిలోని బుగ్గోనీగూడ గ్రామంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ్య ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ బుగ్గ సాలయ్య మాట్లాడుతూ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. మొక్కల పెంపకం ద్వారా పర్యావరణ సమతుల్యత కాపాడటంతో పాటు గ్రామాన్ని హరితవనంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుగ్గ బేబీ అనిల్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# మైండ్ స్పేస్ వద్ద ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు





**శేరిలింగంపల్లి, మాదాపూర్:27 జూన్ :**

మాదాపూర్‌లోని మైండ్‌స్పేస్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై ఫుట్‌పాత్‌లను ఆక్రమించి ఏర్పాటు చేసిన వ్యాపార సముదాయాలను టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. గతంలో తొలగించిన ఆక్రమణలను మళ్లీ ఏర్పాటు చేసినప్పటికీ, అధికారుల హెచ్చరికలను పట్టించుకోకపోవడంతో రెండోసారి కూల్చివేత చర్యలు చేపట్టినట్లు టౌన్ ప్లానింగ్ అధికారులు సంతోష్, హబీబా తెలిపారు. పోలీసుల సమన్వయంతో సైబరాబాద్ పరిధిలో ఫుట్‌పాత్ ఆక్రమణలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ చర్యల ప్రధాన ఉద్దేశ్యం: పాదచారుల రాకపోకలకు అంతరాయం లేకుండా చేయడం

**ట్రాఫిక్ రద్దీ తగ్గించడం**

నగరంలో శుభ్రత మరియు క్రమబద్ధతను మెరుగుపరచడం ఫుట్‌పాత్‌లపై ఉన్న అనధికారిక ఆహార దుకాణాలు, చిన్న వ్యాపార స్టాళ్లు, తాత్కాలిక నిర్మాణాలను తొలగించారు. ఇదే తరహాలో మియాపూర్‌లోని ఆల్బమ్ కాలనీలో కూడా ఫుట్‌పాత్‌లపై ఉన్న ట్రాక్టర్లు, ఇతర ఆక్రమణలను తొలగించినట్లు అధికారులు తెలిపారు.

**గమనిక:** ఫుట్‌పాత్‌లు పాదచారుల కోసం మాత్రమే ఉపయోగించాలి అని అధికారులు మరోసారి హెచ్చరించారు.

## ఇది ప్రచురణకు సిద్ధంగా ఉండేలా క్లీన్ న్యూస్ ఆర్టికల్‌గా మార్చాను

**సోషల్ మీడియా ద్వారా మహిళలను వలలో వేసి బ్లాక్‌మెయిల్... యువకుడు అరెస్ట్**

**తెలుగుజ్యోతి , శేరిలింగంపల్లి, జూన్ 27:**

సోషల్ మీడియా వేదికలను ఉపయోగించి మహిళలను మోసం చేసి, సన్నిహిత దృశ్యాలను రికార్డు చేసి బ్లాక్‌మెయిల్ చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్న యువకుడిని గచ్చిబౌలి పోలీసులు అరెస్ట్ చేశారు.

ఈ విషయాన్ని గచ్చిబౌలి ఇన్స్పెక్టర్ బాలరాజు వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం, కిలారి నాగతేజ అలియాస్ నాని (24) స్నాప్చాట్ సహా పలు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా మహిళలతో పరిచయం పెంచుకునేవాడు. ప్రేమిస్తున్నానని నమ్మించి, హోటళ్లకు రమ్మని ఒప్పించి అక్కడ సన్నిహిత ఫోటోలు, వీడియోలు చిత్రీకరించేవాడు. అనంతరం బాధితులను నగ్న ఫోటోలు, వీడియోలు పంపించాలని బలవంతం చేసి, ఆ దృశ్యాలను చూపిస్తూ బెదిరించి డబ్బులు డిమాండ్ చేసేవాడు. కొంతమంది బాధితుల వీడియోలను ఆన్లైన్‌లో విక్రయించి అక్రమంగా సొమ్ము కూడా సంపాదించినట్లు పోలీసులు తెలిపారు. తాజాగా ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గచ్చిబౌలిలోని డీఎల్ఎఫ్ గేట్ నెం.3 ఎదురుగా ఉన్న ఎల్లో స్టోన్ హోటల్‌లోని రూమ్ నెం.101లో నిందితుడు బాధితురాలిని బంధించి, కత్తితో బెదిరించి ఆమె నగ్న ఫోటోలు, వీడియోలు రికార్డు చేసినట్లు గుర్తించారు. అనంతరం ఆన్లైన్ ట్రాన్స్ఫర్ల ద్వారా సుమారు రూ.1.10 లక్షలు వసూలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. దీంతో నిందితుడు కిలారి నాగతేజ అలియాస్ నానిని పోలీసులు అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి రెండు మొబైల్ ఫోన్లు, నేరానికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై మరింత దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. ఇంకా మీరు కావాలంటే హెడ్లైన్స్, సబ్‌టైటిల్స్ లేదా సోషల్ మీడియా పోస్టు వెర్షన్ కూడా తయారు చేసి ఇస్తాను.



## సంగారెడ్డి పట్టణంలోని విద్యాలయాల్లో అభివృద్ధి పనుల కోసం రూపాయలు 5. కోట్లు, రూ,సి ఎస్ ఆర్ నిధులు.

**ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో హాస్టల్ నిర్మాణానికి రూపాయలు 4, కోట్లు.**
**తారా డిగ్రీ కాలేజీలో ప్రహరీ నిర్మాణం కోసం రూపాలు 50 లక్షలు.**
**ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో డైనింగ్ హాల్, కిచెన్ నిర్మాణం కోసం రూపాయలు 15 లక్షలు.**
**గర్ల్స్ జూనియర్ కాలేజీలో ఆడిటోరియం నిర్మాణానికి రూపాయలు 75 లక్షలు.**
**నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన టిజిఐఐసి చైర్మన్ నిర్మాణ జగ్గారెడ్డి.**

**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 27 సంగారెడ్డి ప్రతినిధి.**







సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల కళాశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించే లక్ష్యంతో టీజీ ఐ ఐ సి నుంచి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద రూపాయలు 5.40 కోట్లు అందాయి. నిధులతో ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో రూపాలు నాలుగు కోట్లు వెచ్చించి హాస్టల్ నిర్మించనున్నారు. రూపాయలు 75 లక్షలతో గర్ల్స్ జూనియర్ కాలేజీలో ఆడిటోరియం నిర్మాణం చేపట్టనున్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో డైనింగ్ హాల్, కిచెన్ నిర్మాణం కోసం రూపాయలు 75 లక్షలు వెచ్చించనున్నారు. తారా డిగ్రీ కళాశాలలో ప్రహరీ గోడ నిర్మాణం కోసం ఇందులో నుంచి రూపాయలు 50 లక్షలు కేటాయించనున్నారు. ఈ పనులకు టీజీఐ ఐసీ చైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్, బ్లాక్ ప్రజెంట్ జార్జ్, కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు కిరణ్ గౌడ్, కౌన్సిలర్లు సంగీత మహేష్, సుస్మిత, రవి నాయక్, శ్రీకాంత్ గౌడ్, ప్రీతి, ఎక్స్ ఆఫ్ శివ మెంబర్స్ డబ్బు, శివుడు, యశోద, షో ఆయిల్, హరీఫ్ లతోపాటు ఉమెన్స్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ అరుణ ,జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సునీత తారా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రమీల, ఎడ్యుకేషనల్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో ఎస్ ఐ ఆర్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తూ ఓటరు పారాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్వో అశోక్.

**తెలుగు జ్యోతి న్యూస్ 27 జూన్ సంగారెడ్డి ప్రతినిధి.**



కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో ఎమ్మార్వో అశోక్ ఓటరు పారాలను ఇంటింటికీ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు విస్తృతంగా ఎస్ ఐ ఆర్ పారాలను అందించారు. ఎమ్మార్వో మాట్లాడుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా కచ్చితంగా రూపొందించేందుకు ఇంటింటికి వెళ్లి ఓటరు నమోదు నిర్వహించాలన్నారు. ఇంటింటికి వెళ్లి కొత్త ఓటరు నమోదు పేరు మార్పు ,చిరునామ సవరణ, ఇతర వివరాలు సరిదిద్దేందుకు అవసరమైన దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకుని ప్రజాస్వామ్య బలోపేతానికి భాగస్వాములు కావాలని ఎమ్మార్వో అశోక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ శ్రీకాంత్ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్, పిఏసిఎస్ డైరెక్టర్లు, గ్రామ పంచాయతీ సభ్యులు, బి ఎల్ వో లు, బిఎల్ఏ లు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో మృతి చెందిన అనిల్ కుటుంబానికి పదివేల ఆర్థిక సాయం అందించిన సర్పంచ్ సతీష్.

**తెలుగు జ్యోతి న్యూస్ 27 జూన్ సంగారెడ్డి ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా, సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన చింతకుంట అనిల్ అనే యువకుడు పిడుగు పడి అక్కడికక్కడే మరణించడంతో పేదింటి రైతుబిడ్డ అని తెలియగానే తెర్పోల్ గ్రామ సర్పంచ్ సత్యనారాయణ ముదిరాజ్ ఆ గ్రామానికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చి ,10,000/ రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సతీష్ ముదిరాజ్ సేన సభ్యులు, గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## నర్సప్పగూడలో తెలంగాణ జల్ జీవన్ మిషన్ వారోత్సవ ర్యాలీ పాల్గొన్న గ్రామ సర్పంచ్ కోడిచేర్ల రాజేశ్వరి శ్రీనివాస్





**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 27**

నందిగామ మండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామంలో తెలంగాణ జల్ జీవన్ మిషన్ వారోత్సవాలను పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ కొడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందించాలనే లక్ష్యంతో 100 శాతం గృహ నీటి కనెక్షన్ల (హౌస్ ట్యాప్ కనెక్షన్లు) వినియోగం, నీటి సంరక్షణ, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ర్యాలీలో గ్రామ వీధుల గుండా నినాదాలు చేస్తూ జల్ జీవన్ మిషన్ ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అప్పల సిద్ధయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మహిళలు, యువత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు అందేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ కొడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్ తెలిపారు.

## అయ్యప్ప సన్నిధానానికి స్లాబ్ రూమ్ నిర్మాణం



**తీగాపూర్ సర్పంచ్ జయప్రద జగన్మోహన్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు**

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 27**

కొత్తూరు మండల పరిధిలోని తీగాపూర్ గ్రామంలో అయ్యప్ప సన్నిధాన అభివృద్ధిలో భాగంగా సర్పంచ్ బీరంగూడ జయప్రద జగన్మోహన్ రెడ్డి సహకారంతో అయ్యప్ప సన్నిధానం నిర్మాణ పనులను పూర్తి చేశారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నిర్మాణాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమాదేవి రమేష్, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు రాజు, శ్రీను, రామాలయం ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, రాములు, శ్రీకాంత్, ఆంజనేయులు, అంజిరెడ్డి, జొల్లు బాలయ్య, యాదగిరి, శ్రీను, మహేందర్, సంతోష్, సంజీవ, సతీష్, కేశవులు, జనార్ధన్, పాటు గ్రామ పెద్దలు, నాయకులు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించే దిశగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని గ్రామ నాయకులు తెలిపారు.

## చర్ల గోపులారంలో ఎస్ ఐ ఆర్ ఫారాలు పంపిణీ చేసిన తహసిల్దార్ అశోక్.



**యేసయ్య పరాల పంపిణీ పథకంలో పాల్గొన్న సర్పంచి జి మహేశ్వరి సతీష్,**

**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 27 సంగారెడ్డి ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం . చల్ల గోపులారంలో సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో పాల్గొన్న కొండాపూర్ తహసిల్దార్ పి అశోక్. గ్రామ సర్పంచ్ జి మహేశ్వరి సతీష్ ఆధ్వర్యంలో వేగవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అంగన్వాడి టీచర్ పి అనసూయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఓటర్ నమోదు, పేరు మార్పు, చిరునామ, సవరణ ఇతర వివరాలను పునరుద్ధరించేందుకు అవసరమైన పారాలను ప్రజలకు పంపిణీ చేశారు. కొండాపూర్ తాసిల్దార్ బి అశోక్ మాట్లాడుతూ ,ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ వివరాలను పరిశీలించి ఏమైనా తప్పులు లేదా మార్పులు ఉంటే సంబంధిత దరఖాస్తు ఫారాలలో సకాలంలో సమర్పించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని ఎమ్మార్వో అశోక్ తెలియజేశారు. సర్పంచ్ జి మహేశ్వరి సతీష్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గ్రామస్తులు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అంగన్వాడి టీచర్, పి అనసూయ, నాయకులు జి సతీష్, పంచాయతీ సభ్యులు ఎం వీరమణి కిష్టయ్య, జి నవీన్, పెద్దాపురం చంద్రయ్య, ఎం జైపాల్, ఎం కిష్టయ్య, డి ప్రభు, బి ఎల్ వో లు, బి ఎల్ ఏ లు తదితరులు పాల్గొన్నారు.

# ఇనుగుర్తిలో-పాఠశాలల నూతన భవనానికి భూమిపూజ

ఉన్నత, ప్రాథమిక పాఠశాలల భవనానికి రూ.6కోట్లు మంజూరు చేయించి,తన నిధుల నుంచి కోటి రూపాయలు విడుదల చేసిన ఎంపీ రవిచంద్ర

**మహబూబాబాద్ :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వగ్రామం ఇనుగుర్తి మండల కేంద్రంలో తాను చదువుకున్న పాఠశాలలు శిథిలావస్థకు చేరుకోవడాన్ని చూసి తట్టుకోలేక వాటికి నూతన భవన నిర్మాణానికి రూ. 7 కోట్లు మంజూరు చేయించారు. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు కొత్తగా అధునాతన భవనాన్ని నిర్మించేందుకు గాను శుక్రవారం భూమి పూజ జరిగింది. పాఠశాల ఆవరణలో ఎంపీ రవిచంద్ర పెద్దన్న వద్దిరాజు కిషన్ ఆధ్వర్యాన జరిగిన ఈ పూజా కార్యక్రమానికి సర్పంచ్, నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు హాజరయ్యారు. ఎంపీ రవిచంద్ర ఈ పాఠశాలలకు కొత్తగా భవనాన్ని నిర్మించడానికి గాను బీపీసీఎల్, ఎచ్పీసీఎల్, ఐఓసీఎల్, ఓఎన్జీసీ వంటి చమురు సంస్థల ఉన్నతాధికారులతో పలు మార్లు సంప్రదింపులు జరిపి రూ.6 కోట్లు మంజూరు చేయించారు.అలాగే,తన ఎంపీ నిధుల నుంచి కోటి రూపాయలు విడుదల చేశారు,మొత్తం 7 కోట్ల రూపాయలతో ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు కొత్త అధునాతన భవనాన్ని నిర్మిస్తారు.ఇందులో తరగతి గదులతో పాటు ప్రహరీ గోడ,మరుగుదొడ్ల నిర్మాణం జరుగుతుంది, తాగునీటి వసతి కూడా కల్పిస్తారు.ఎంపీ రవిచంద్ర తాను పుట్టినగడ్డలో విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలలు శిథిలావస్థకు చేరడాన్ని చూసి తట్టుకోలేక వాటికి కొత్త భవనాన్ని నిర్మించడానికి గాను తీసుకున్న చొరవ, చేసిన కృషిని ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,పెద్దలు,గ్రామస్తులంతా కొనియాడుతూ,ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.భూమిపూజ కార్యక్రమంలో సర్పంచ్ కుమార స్వామి, ఉప సర్పంచ్ సత్తూరి యాదగిరి, మాజీ సర్పంచ్ దార్ల రామూర్తి, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ దీకొండ వెంకన్న, ఎంపీ వద్దిరాజు తమ్ముడు పెద్ద వెంకటేశ్వర్లు, అధికారులు, గ్రామ పెద్దలు చంద్రయ్య, గంజి శ్రీనివాస రెడ్డి, రాజేంద్ర రెడ్డి, గుజ్జునురి బాబురావు, వెంకన్న, బైరి అశోక్, వార్డు సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# తెలంగాణ లో లిక్కర్ అమ్మకాలలో విస్కీదే టాప్

**హైదరాబాద్ :** తెలంగాణ మద్యం విక్రయాల్లో అత్యధిక – వాటా విస్కీదేనని గణాంకాలు చెబుతున్నాయి. దక్షిణాది రాష్ట్రాలతో – పోలిస్తే.. తెలంగాణలో మద్యం ప్రియులు.. విస్కీకే ఎక్కువప్రాధాన్య మిస్తున్నారు. ఇక త్వరలోనే తెలంగాణలో మద్యం ధరలు " పెంచేందుకు సర్కార్ ప్రయత్నాలు చేస్తుండటంతో.. విస్కీ లవర్స్కు షాక్ – తప్పదనే వాదనలువి నిపిస్తున్నాయి. మద్యం ధరల పెంపు ప్రతిపాదనలతోమం దుబాబుల్లో తెలియని ఆందోళన నెలకొంది. తెలంగాణలోని ఏ వైన్స్, ఏ బార్లోకి వెళ్లినా విస్కీ అమ్మకాలే ఎక్కువగా ఉంటాయి. ప్రస్తుతం వేసవి కాలం సందర్భంగా ఎండవేడిమిని తట్టుకునేం దుకు మద్యం ప్రియులు.. చల్లని బీర్లు తాగుతున్నా.. విస్కీ అమ్మకాలే అత్యధికంగా ఉన్నాయని లెక్కలు చెబుతున్నాయి. తెలంగాణ మద్యం మార్కెట్లో విస్కీదే సింహభాగం ఉంటుంది. తక్కువ ధర బ్రాండ్ల మద్యం దగ్గరి నుంచి ఖరీదైన బ్రాండ్ల వరకు మందుబాబులు విస్కీకే ఓటేస్తున్నారు. మరీ ముఖ్యంగా దక్షిణ భారతదేశ రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో విస్కీ వినియోగం అత్యధికంగా ఉంది. ఇదే సమయంలో.. తొందర్లోనే రాష్ట్రంలో మద్యం ధరలు పెంచేందుకు అధికారులు కసరత్తులు చేస్తున్న నేపథ్యంలో విస్కీ ప్రియుల జేబుకు చిల్లు తప్పదనే వాదనలు వ్యక్తం అవుతున్నాయి. 2026లో మద్యం మార్కెట్ గణాంకాల ప్రకారం.. తెలంగాణలో అమ్ముదు అవుతున్న ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్లో ఖ 5 – విస్కీవాటా ఏకంగా 84.89 శాతం ఉన్నట్లు వెల్లడైంది. దీంతో దేశంలోనే – అత్యంత ఎక్కువ విస్కీ విక్రయించే రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఒకటిగా నిలిచింది. ఇది కర్ణాటకలో 76.50 శాతం, ఆంధ్రప్రదేశ్లో 55 శాతం మాత్రమే ఉంది. మరోవైపు.. తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల్లో ఇప్పటికీ బ్రాండీ వినియోగమే ఎక్కువగా ఉండటం గమనార్హం. 3 హైదరాబాద్ లోని ఐటీ, సర్వీస్ సెక్టార్ ఉద్యోగుల్లో పెరుగుతున్న డిమాండ్ కారణంగా బ్రీజర్ల వాటా 3.32 శాతంగా నమోదైనట్లు గణాంకాలు 3 పేర్కొంటున్నాయి. తెలంగాణలో విస్కీ అంటే కేవలం మద్యం మాత్రమే కాదని.. సామాజిక జీవనంలో ఒక భాగమైపోయిన అలవాటు గా మరిపోయేందని చెప్పవచ్చు. మద్యం ధరలు పెరిగితే.. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలోని కుటుంబాలు, రిటైల్ వ్యాపారులు, హాస్పిటాలిటీ రంగంపై ప్రభావం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణలో మీడియం, ప్రీమియం విస్కీ బ్రాండ్లకు క్రమంగా డిమాండ్ పెరుగుతోంది. మొత్తం విస్కీ అమ్మకాల్లో 45.9 శాతం క్వార్టర్ రూ.170 నుంచి రూ.260 మధ్య ధర కలిగిన బాటిళ్లే ఉండటం గమనార్హం. ఇక రూ.110 ధర కలిగిన క్వార్టర్ల వాటా 22.69 .. . 140-160 6 2 21.07 అమ్మకాలు అయినట్లు లెక్కలు చెబుతున్నాయి. అదే సమయంలో రూ.270-రూ.350 ధరల ప్రీమియం విస్కీల వాటా 6.54 శాతం కాగా.. రూ.350 కంటే ఎక్కువ ధర కలిగిన ప్రీమియం బ్రాండ్ల వాటా 3.8 శాతంగా ఉంది. తెలంగాణలో అమ్ముడయ్యే ప్రతీ 10 ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ బాటిళ్లలో దాదాపు 9 బాటిళ్లు విస్కీయే కావడం విశేషం. ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్లో విస్కీ తర్వాత బ్రాందీ నిలిచింది. బ్రాందీ వాటా కేవలం 9.21 శాతం మాత్రమే ఉంది. ఆ తర్వాత వోడ్కా 1.24 శాతం, వైన్ 0.88 శాతం, రమ్ 0.32 శాతం, జిన్ 0.09 శాతం, లిక్యూర్ 0.04 శాతం, టెకిలా కేవలం 0.01 శాతం మాత్రమే వాటాను కలిగి ఉన్నాయి. ఒకప్పుడు దక్షిణ భారత రాష్ట్రాల్లో బ్రాందీకి భారీగా డిమాండ్ ఉండేది. అయితే తెలంగాణలో ప్రస్తుతం అది భారీగా తగ్గిపోయింది. బ్రాందీ విభాగంలో కూడా రూ.150 నుంచి రూ.200 మధ్య ధరల ఉత్పత్తులే 63.99 శాతం అమ్మకాలను సాధిస్తున్నాయి. మరోవైపు.. తెలంగాణలో బీర్ అమ్మకాల్లో కూడా కీలక మార్పులు కనిపిస్తున్నాయి. ఇప్పటివరకు స్ట్రాంగ్ బీర్కు ఎక్కువ ఆదరణ ఉండగా.. ప్రస్తుతం లైట్ బీర్ వైపు మందుబాబులు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. మొత్తం బీర్ అమ్మకాలలో లైట్ బీర్లు 55.97 శాతం ఉండగా.. 44.03 శాతం స్ట్రాంగ్ బీర్ల వాటా నమోదైంది. మార్కెట్ వర్గాల ప్రకారం.. తక్కువ ఆల్కహాల్ ఉన్న పానీయాల వైపు యువత మొగ్గు చూపుతున్నారని తెలుస్తోంది.



# ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం అమలు చేస్తుంది

**హైదరాబాద్ :** ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కొంతమంది కార్మిక సంఘాల నాయకులు వాస్తవాలను వక్రీకరిస్తూ కార్మికులను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం బాధాకరమని ఆయన అన్నారు.ఆర్టీసీ సమ్మె సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్తో లతో కలిసి చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు తో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారులు ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్, లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్,ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి,ఇతర ఆర్టీసీ ఉన్నతాధికారులు, ప్రతి కార్మిక సంఘం నుంచి ఇద్దరు చొప్పున దాదాపు 30 మంది కార్మిక సంఘాల ప్రతినిధులతో సుదీర్ఘంగా 14 గంటల పాటు చర్చించి అందరి ఆమోదంతో ఏకగ్రీవ నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి గుర్తు చేశారు.సమావేశంలో మొత్తం 32 డిమాండ్లలో 29 అంశాలు ఆర్టీసీ యాజమాన్యం పరిధిలో, మూడు అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నట్లు నిర్ణయించడం జరిగిందన్నారు. యాజమాన్యం పరిధిలో ఉన్న 29 అంశాల పరిష్కారానికి ఈడి ల కమిటీ ద్వారా ఇప్పటికే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ప్రభుత్వ పరిధిలో ఉన్న మూడు కీలక అంశాలైన ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికలు, 2021 పీఆర్సీ, ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం.పీఆర్సీ విషయంలో ప్రభుత్వం ప్రకటించిన 11 శాతం జూలై నెల జీతాల నుంచే అమల్లోకి రానుందని తెలిపారు.ఆర్టీసీ కార్మికుల మొదటి డిమాండ్ ఆర్టీసీ గుర్తింపు సంఘాలు ఎన్నికలు అని ఇప్పుడు మాట మార్చి ప్రజలను,కార్మికులను పక్కదోవ పట్టించడం సరికాదన్నారు.ఆర్టీసీ విలీనానికి సంబంధించి విధివిధానాలు రూపొందించే అధికారుల కమిటీలో కార్మిక ప్రతినిధులు తప్పనిసరిగా ఉండాలని సమావేశంలో కార్మికులు ఏకగ్రీవంగా నిర్ణయించారని మంత్రి పేర్కొన్నారు. అయితే ఆ కమిటీలో ఉండే కార్మిక నాయకులు గుర్తింపు పొందిన సంఘం నుంచి ఉండాలంటే ముందుగా గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించాలనే నిర్ణయం అందరి సమక్షంలో తీసుకున్నామని వెల్లడించారు.



## పల్స్ పోలియోకు ఏర్పాట్లు పూర్తి: జిల్లా కలెక్టర్ కె. హైమావతి.



**సిద్దిపేట :** నేడు నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లను వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ కె. హేమావతి ఒక ప్రకటనలో తెలిపారు.వైద్య ఆరోగ్యశాఖ ద్వారా జిల్లా వ్యాప్తంగా 94,321 అర్హులైన 0-5సంవత్సరల పిల్లలకు చుక్కలు వేసేందుకు 568 పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు, కార్యక్రమం విజయవంతం కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధన్ రాజ్ నేతృత్వంలో 57 మంది సూపర్వైజర్ల, డివై, డీఎంహెచ్వో లు, ప్రోగ్రామ్ ఆఫీసర్ల పర్యవేక్షణలో 32 ట్రాన్సిస్ట్ పాయింట్లను బస్టాండు, రైల్వేస్టేషన్లో, పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఇవే కాకుండా మొబైల్ టీం ల ద్వారా సమస్యాత్మక ప్రదేశాల్లో ఇటుక బట్టీలు, భవన నిర్మాణ రంగాల ప్రాంతంలో, సిమెంట్ ఫ్యాక్టరీలు, క్వారీలు, బిక్షాటన కొరకు వలస వచ్చిన వారి అర్హులైన పిల్లలను గుర్తించి చుక్కలు వేస్తారని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్యం కేంద్రాలు, బస్తీ దవాఖాన్ లో, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు తదితర ప్రాంతాల్లో పోలియో చుక్కల పంపిణీ కేంద్రాలను సిద్ధం చేశామని చెప్పారు. అప్పుడే పుట్టిన బిడ్డను మొదలుకొనిఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలనే లక్ష్యంతో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బందికి శిక్షణతో పాటు అవసరమైన సూచనలు అందించామని తెలిపారు.

## ములుగు జిల్లాలో విషాదం.. పిడుగుపాటుకు 21 ఆవులు మృతి

**ములుగు :** పిడుగుపాటుకు గురయిన 21 ఆవులు మృతి చెందాయి. తాడ్వాయి మండలం అంకంపల్లిలో ఘటన చోటు చేసుకుంది. శనివారం భారీ వర్షం కురిసే సమయంలో పొలంలో కట్టి ఉంచిన ఆవులపై పిడుగు పడింది. ఘటనలో ∩ 21 పశువులు అక్కడికక్కడే మరణించడంతో రైతు సమ్మయ్య బోరుమని విలపించాడు. ∩ ఊహించని ఘటనతోగ్భ్రాంతిలో అంకంపల్లి గ్రామస్థులు పడిపోయారు. ∩ ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని బాధితుడు విజ్ఞప్తి చేస్తున్నాడు.

## జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదం.. కథలాపూర్ తహసీల్దార్కు తీవ్ర గాయాలు

**జగిత్యాల :** జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కథలాపూర్ తహసీల్దార్ కు తీవ్ర గాయాలయ్యాయి. కథలాపూర్ మండలం పోసానీపేట గ్రామ శివారులో ఘటన జరిగింది. తహసీల్దార్ రమేష్ ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి చెట్టుకు ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తహసీల్దార్ రమేష్ ను ∩ మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

## తెలంగాణకు మరణ శాసనంగా మారిన రేవంత్ అజ్ఞానం

**హైదరాబాద్ :** తన రాజకీయ గురువుకు 'గురుదక్షిణ'గా రాష్ట్ర జలహక్కులను తాకట్టు పెడుతున్న రేవంత్.. తెలంగాణను ముంచే 'ముంపు మేస్త్రి'గా మారాడని మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆరోపించారు. నదీ జలాలపై కనీస అవగాహన లేని ముఖ్యమంత్రి అజ్ఞానం.. నేడు తెలంగాణకు మరణ శాసనంగా మారింది. కేసీఆర్ గారు పోరాడి సాధించిన ప్రాజెక్టుల అనుమతులను గాలికి వదిలేసి.. తన రాజకీయ స్వార్థం కోసం రాష్ట్ర భవిష్యత్తును రేవంత్ రెడ్డి ఢిల్లీ పెద్దల కాళ్ల దగ్గర తాకట్టు పెడుతున్నాడు.. కర్ణాటక, ఏపీ అక్రమ ప్రాజెక్టులతో తెలంగాణను ముంచుతుంటే.. అడ్డుకోవాల్సిన సీఎం వారితో కలిసి సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని అయన అన్నారు. మంత్రి ఉత్తమ్ను బయటపెట్టి.. ఏపీ అధికారితో సీక్రెట్ మీటింగ్ లో ముగ్గురు సీఎంలు చేసుకున్న ఆ 'చీకటి ఒప్పందం' ఏంటో రేవంత్ బయటపెట్టాలి. నదుల అనుసంధానం పేరిట ఏపీ జలదోపిడీకి రెడ్ కార్పెట్ వేస్తూ.. తెలంగాణ సమ్మక్క సాగర్ ప్రాజెక్టును రేవంత్ బలిపెడుతున్నాడు. కూలగొట్టే హైడ్రాకు 'హిట్లర్' స్ఫూర్తన్న రేవంత్ రెడ్డి.. మన నీళ్లు ఎత్తుకుపోతుంటే ఫిడేల్ వాయించిన 'నీరో చక్రవర్తి'లా చోద్యం చూస్తున్నాడు. కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్లలో ఏకంగా 383 టీఎంసీల అనుమతులు సాధిస్తే.. ఈ కాంగ్రెస్ సర్కార్ రెండున్నరేళ్లలో కనీసం ఒక్క టీఎంసీకి కూడా అనుమతి సాధించలేదని అన్నారు.

## కోటి మహిళా యూనివర్సిటీలో విద్యార్థుల అందోళన

**హైదరాబాద్ :** ఫీజు రియంబర్స్మెంట్, లో అర్హులైన పేద విద్యార్థుల నుండి, కోటి మహిళా యూనివర్సిటీలో, జరుగుతున్న అడ్మిషన్ల రోజున, విద్యార్థులు తమ చదువుతున్న కోర్సు సంబంధించిన ఫీజు మొత్తం చెల్లించాలని, కళాశాల యాజమాన్యం, ఆదేశాలు జారీ చేయడంతో, విద్యార్థులు ఒక్కసారిగా ఆందోళన గురయ్యారు, ఈ విషయం తెలుసుకున్న ఏబీవీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రాజు, కళాశాల చేరుకొని, విద్యార్థుల పక్షాన నిలబడి, ఆందోళనకు దిగారు, ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ,, ప్రభుత్వం ఇచ్చిన జీవో 7 8 9 ప్రకారం, విద్యార్థులు అడ్మిషన్ రోజున ఎలాంటి డబ్బులు చెల్లించని అవసరం లేదని ఉన్నప్పటికీ, ఆ జీవోను, విసి ధనుంజయ తుంగలో తొక్కి, విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేస్తుండడంతో, విద్యార్థులు వారి తండ్రులు ఒక్కసారిగా ఆందోళన బాటన పట్టారు, దీంతో స్పందించిన వీసీ ధనుంజయ, ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి, విద్యార్థులకు న్యాయం చేస్తానని, హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఏబీవీపీ వాళ్ళు తల్లిదండ్రులు ఆందోళన విరమించారు.

## తెర్పోల్ గ్రామంలో ( ఎస్ ఐ ఆర్ )కార్యక్రమంలో పాల్గొన్న బిఎల్ఓ ,మరియు బిఎల్ఎ, గ్రామ వార్డు సభ్యులు.



తెలుగు జ్యోతి న్యూస్ 27 జూన్ సంగారెడ్డి ప్రతినిధి.

కొండాపూర్ మండలం తెర్పోల్ గ్రామంలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో పాల్గొన్న బిఎల్ఓ లు మరియు బిఎల్ఎ లు గ్రామ ప్రజలకు ఎస్ఐఆర్ ఫారాలను అందించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని బిఎల్ ఓ లో తెలియజేశాను. ఓటర్ నమోదు చేసుకోవాలన్నారు, ప్రతి ఒక్కరు భాగస్వాములు అన్నారు. ఈ కార్యక్రమంలో జిపిఓ రమేష్, నాయకులు రాజు, యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ సైజుపై పరిమితులు

-మొదటిపేజీ తరువాయి

నిర్మించుకోవాలని సూచించింది. స్లాబ్ ఎక్కువ వేసి ఖర్చు పెరగడంతో లబ్ధిదారులు అనవసర అప్పులు చేస్తున్నట్లు గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు గృహ నిర్మాణ శాఖ వెల్లడించింది. కొత్త వాటితో పాటు ప్రస్తుతం రూఫ్ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లకు కూడా ఈ నిబంధనలు వర్తిస్తాయని స్పష్టం చేసింది.

ఇందిరమ్మ ఇళ్ల స్లాబు ఇక నుంచి ఇష్టం వచ్చిన సైజులో నిర్మించడానికి వీల్లేదు. స్లాబు ఎంత విస్తీర్ణం ఉండాలో ప్రభుత్వం విధివిధినాలు వెల్లడించింది. స్లాబు 700 చదరపు అడుగులకు మించరాదని స్పష్టం చేస్తూ గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి.గౌతమ్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే సుమారు లక్ష ఇందిరమ్మ ఇళ్లు పూర్తి కాగా, మరో లక్ష ఇళ్లు ఈ సెప్టెంబర్ నాటికి పూర్తవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు రెండో విడత ఇళ్ల కేటాయింపునకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

స్థలం ఉన్న వారు ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.5 లక్షలు మంజూరు చేస్తోంది. అయితే ఖర్చు ఎక్కువవుతోందని కొందరు మధ్యలో నిర్మాణాలు ఆపడం, మరికొందరు ప్రారంభించక పోవడాన్ని గుర్తించిన హౌసింగ్ కార్పొరేషన్ వ్యయంపై అధ్యయనం చేసింది. చాలా మంది స్లాబ్ ఎక్కువ సైజులో నిర్మిస్తున్నట్లు గుర్తించింది. కొంతమంది గోడల కన్నా సుమారు 8 అడుగుల వరకు ముందుకొస్తున్నట్లు హౌసింగ్ అధికారులు తెలిపారు. పెద్ద స్లాబు నిర్మించడం వల్ల ఖర్చు పెరిగి, కొందరు లబ్ధిదారులు అప్పులు చేయాల్సి వచ్చి నిర్మాణాన్ని మధ్యలో నిలిపివేస్తున్నట్లు గుర్తించారు. దానివల్ల పేదలు ఇళ్లు నిర్మాణం కోసం సబ్సిడీ నిధులు ఇచ్చే ప్రధాన లక్ష్యమే దెబ్బతింటోందని ప్రభుత్వం పేర్కొంది.

వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకొని స్లాబ్ విస్తీర్ణంపై పరిమితులు విధించాలని హౌసింగ్ కార్పొరేషన్ కోరడంతో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇంటి ముందు వైపు గోడల కన్నా 3 అడుగులు, మిగతా వైపు ఒక అడుగు మాత్రమే స్లాబ్ ఉండాలని జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసింది.



ఉదాహరణకు 400 చదరపు అడుగుల ఇంటికి 500 చదరపు అడుగుల వరకు, 600 ఎస్ఎఫ్టీ ఇంటికి 750 చదరపు అడుగుల వరకు మాత్రమే స్లాబు ఉండాలని పరిమితి విధించింది. ఇంటిలో ఎండ, వాన రాకుండా ఉండేందుకు స్లాబు పెంచడానికి బదులుగా తలుపులు, కిటికీల పైన సజ్జలు, సన్‌షేడ్‌లు నిర్మించేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని హౌసింగ్ కార్పొరేషన్ అధికారులకు ప్రభుత్వం తెలపింది.

ఎండ రాకుండా ఆర్‌సీసీ స్లాబు పెంచే బదులుగా అవసరమైతే రేకులు వేసుకునేలా లబ్ధిదారులకు వివరించాలని పేర్కొంది. కొత్తగా నిర్మించే ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఇప్పుడు బేస్‌మెంట్, రూఫ్ లెవెల్‌లో ఉన్న నిర్మాణాలకు కూడా ఈ నిబంధనలు వర్తిస్తాయని ప్రభుత్వం వెల్లడించింది. పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ సిబ్బంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించింది.

ఎండ, వానల నుంచి రక్షణ కోసం భారీ ఆర్‌సీసీ స్లాబులకు బదులుగా కిటికీలు, తలుపులపై సన్‌షేడ్లు, టైల్డ్ రూఫ్‌లు ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఇందిరమ్మ పథకం కింద అర్హులైన పేదలకు సొంత ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ సాయం దుర్వినియోగం కాకుండా, లబ్ధిదారులకు భారం కలగకుండా గృహ నిర్మాణం పూర్తి కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఈ కొత్త నిబంధనలపై లబ్ధిదారులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సిబ్బందిని ప్రభుత్వం ఆదేశించింది.

# రూ.500 ఖర్చు చేసినా సంచి నిండట్లే

-మొదటిపేజీ తరువాయి

కూలీలు, ఆటో డ్రైవర్లు, చిన్న ఉద్యోగులు, పింఛన్‌పై ఆధార పడేవారు, చిన్న వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**సన్నబియ్యం షాక్**

గత నెలలో 26 కిలోల సన్నబియ్యం సంచి రూ.1,400 వరకు ఉండగా, ప్రస్తుతం రూ.1600 నుంచి రూ.1700ల వరకు చేరింది. ఒక్కో కుటుంబానికి నెలకు రూ.200 నుంచి రూ.250 వరకు అదనపు భారం పడుతోంది. గడిచిన 20 రోజుల్లోనే 15 నుంచి 20 శాతం వరకు ధరలు పెరిగినట్లు వ్యాపారులు తెలిపారు. అలాగే రాష్ట్రాల్లో ఇతర ఉత్పత్తి తగ్గడంతో పాటు తెలంగాణలో సన్నాలకు బోనస్ ఇచ్చి ప్రభుత్వం కొనుగోలు చేయడంతో మార్కెట్లోకి వచ్చే ధాన్యం తగ్గిపోయింది. పలు జిల్లాలో ఎక్కువగా వినియోగించే జైశ్రీరాం, ఆర్ఎన్ఆర్, హెచ్ఎంటీ, బీపీటీ రకాల ధరలు పెరిగాయి.

**ఇతర రాష్ట్రాల నుంచి విక్రయాలు**

మార్కెట్లో ఉల్లి ధర ఘాటెక్కి కిలో రూ.40కి చేరింది. రూ.30 వరకు కిలో ఉన్న టమాట పది రోజుల క్రితం రూ.60 వరకు చేరి ఇప్పుడు రూ.40కు చేరింది. పచ్చి మిర్చి, పప్పులు, వంటనూనె ఇలా వంటింటి ధరలు ప్రతి ఇంటింటా సెగలు పుట్టిస్తున్నాయి. వర్షాలు సకాలంలో కురవకపోవడం, రవాణా ఖర్చుల భారం, రైతులు కూరగాయల సాగు తగ్గించడం మూలంగా ఉమ్మడి కరీంనగర్? జిల్లాలో కూరగాయల ధరలు పెరుగుదలకు కారణమవుతున్నాయి. టమాట ఏపీ నుంచి, ఉల్లి మహారాష్ట్ర నుంచి, కీరదోస, క్యారెట్? బెంగళూరు, పచ్చిమిర్చి అనంతపురం, ఆలుగడ్డ హైదరాబాద్? నుంచి వస్తున్నాయి. వంటిమామిడి మార్కెట్ నుంచి కూడా పలు కూరగాయలను హోల్?సేల్?గా తెచ్చి విక్రయిస్తున్నారు.

**కొండెక్కిన కోడిగుడ్డు**

కోడిగుడ్ల ధర పెరుగుతుండటంతో సామాన్య, మధ్య తరగతి



కుటుంబాలపై అదనపు భారం పడుతోంది. అయితే ఇటీవల ఆరోగ్యంపై శ్రద్ధ పెరగడం కారణంగా పోషకాహారం కోసం గుడ్ల వినియోగం విపరీతంగా పెరిగింది. గతంలో రూ.5 నుంచి రూ.6 వరకు ఉన్న గుడ్డు ధర ప్రస్తుతం రూ.7 నుంచి రూ.8 వరకు పెరగడం వల్ల ఇది కాస్త నెలవారీ ఖర్చులపై ప్రభావం చూపుతోంది. మరోవైపు కోళ్లదాణా ధరలు పెరగడం వల్ల ఉత్పత్తి ఖర్చు పెరగడం మూలంగానే గుడ్ల ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు.

**మరింత పెరిగే అవకాశం**

ఇవి తెలంగాణ రాష్ట్రం నుంచి పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక, అస్సాం రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయి. ఏప్రిల్‌లో యుద్ధం కారణంగా గుడ్ల ధరలు పడిపోయాయి. ఒక గుడ్డు ఉత్పత్తి కావాలంటే రైతుకు కనీసం సరాసరి రూ.5.50 ఖర్చు వస్తుంది. ఏప్రిల్?లో రైతులు రూ.3.50కే విక్రయించారు. మే నెలలో రూ.5.60కు, జూన్? 18 నుంచి రూ.6.35కు విక్రయిస్తున్నారు. ఇది మార్కెట్‌లోకి వచ్చేసరికి గుడ్డుపై రూపాయి నుంచి రూ.1.20కు పెరుగుతుంది. అయితే రానున్న రోజుల్లో ధర మరింత పెరిగే అవకాశం ఉందని కోళ్ల రైతులు చెబుతున్నారు.

# ‘మా ప్రాంతం మళ్లీ మునిగిపోయేలా ఉంది ఇకనైనా చర్యలు చేపట్టండి సారూ’

వర్షాకాలం వచ్చిందంటే చాలు ఆ ప్రాంత వాసులకు కంటి మీద కునుకులేకుండా పోతోంది. వరదల నుంచి ఎలా గట్టెక్కాలని బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. అందరికి వానాకాలం ఓ వరమైతే! ఆ కాలనీలకు మాత్రం శాపంలా మారుతోంది. గతేడాది భారీ వర్షాలతో ప్రళయంగా మారిన కామారెడ్డి జిల్లాలోని వరద బాధితులకు ఆ విపత్తు ఇంకా కళ్ల ముందు కదలాడుతోంది. ఏటా తమ ప్రాంతాలు నీట మునుగుతున్నా ప్రభుత్వం ఎందుకు నివారణ చర్యలు చేపట్టడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరద ముప్పు నుంచి తమను రక్షించాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

**ముందస్తు చర్యల్లో ముందడుగు లేక**

గతేడాది కురిసిన కుండపోత వర్షాలతో కామారెడ్డి జిల్లా ఛిన్నాభిన్నమైంది. మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో 41 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో పట్టణంలోని హౌజింగ్ బోర్డుతో పాటు పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకుపోయాయి. కొన్ని కాలనీలోని బాధితులు ఇళ్లను వదిలి పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాల్సిన దుస్థితి వాటిల్లింది. వరద ముప్పునకు తాత్కాలిక మరమ్మతులే చేస్తున్నారే కానీ, శాశ్వత పరిష్కార మార్గాలు కనిపించడం లేదు. వేసవి కాలంలోనే ముందస్తు చర్యలు చేపట్టాల్సి ఉండగా ఆ పనుల్లో మాత్రం ముందడుగు పడలేదు. స్వల్ప వర్షాలకే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక భారీ వర్షాలు పడితే గత పరిస్థితే మళ్లీ పునరావృతమయ్యే పరిస్థితి నెలకొంది.



**20 నిమిషాలు వర్షం కురిస్తే చాలు**

ప్రస్తుతం కామారెడ్డి పట్టణంలో లక్షకు పైచిలుకు జనాభా ఉంది. ప్రతి సంవత్సరం ప్రాంత పరిధి విస్తరిస్తుండటంతో కొత్త కాలనీలు వెలుస్తున్నాయి. కానీ వీటికి అనుగుణంగా మురికి కాల్వల విస్తరణ, వర్షపు నీరు వెళ్లేందుకు సరైన చర్యలను అధికార యంత్రాంగం చేపట్టడం లేదు. చిన్నపాటి వర్షం కురిసిన 20 నిమిషాల్లోనే కాలనీలు జలమయమవుతున్నాయి. అలా ఏటా కాలనీలు ముంపునకు గురవుతున్నా, అధికారులకు మాత్రం కనువిప్పు కలగడం లేదు. అధికారులు వరదల బారి నుంచి ఎలా రక్షించుకోవాలో చెబుతున్నారు కానీ, ఈ సమస్యకు శాశ్వత పరిష్కార మార్గాలు మాత్రం చూపడం లేదంటూ స్థానికులు వాపోతున్నారు. “గతేడాది వరదలు సంభవించి అన్ని మౌలిక వసతులు దెబ్బతిన్నాయి. మళ్లీ ఈ సంవత్సరం వర్షాలు మొదలైనప్పటికీ ఇంకా అధికారులు స్పందించడం లేదు. వరదలు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి కూడా వచ్చారు. దెబ్బతిన్న వాటిని బాగు చేయిస్తామని హామీ ఇచ్చారు. కానీ, ఇంత వరకు ఎలాంటి చర్యలూ చేపట్టలేదు. డ్రైనేజీల్లో పూడిక తీయాలి. రోడ్లపైకి నీరు రాకుండా చేయాలి. సీం పర్యటనకే దాదాపు రూ.2కోట్లు ఖర్చు చేసి ఉంటారు. ఆ డబ్బును మా కాలనీలను బాగు చేసేందుకు ఉపయోగించినా ప్రజలు ముంపు భయం లేకుండా ఉండేవారు. రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకొని ఇకనైనా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం”

**గత పరిస్థితులు పునరావృతం కావొద్దు**

కాలనీలో వరద ముంపు నివారణ చర్యలకు రూ.27 కోట్లతో పురపాలకశాఖ ప్రతిపాదనలు రూపొందించింది. గతేడాది సెప్టెంబర్‌లో రూ.కోటి నిధులు మంజూరు కాగా, అవి గుంతలను పూడ్చి, రోడ్లను పునరుద్ధరించడానికే సరిపోయాయి. జనావాసాల్లో ప్రధానమైన మురుగు కాల్వలను శుభ్రం చేసే పనులు అక్కడే ఆగిపోయాయి. అధిక వర్షాలు కురిసే లోపే వరద నివారణ చర్యలు చేపట్టాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గతేడాది ఎదుర్కొన్న సమస్యలు పునరావృతం కాకుండా తమకు వరద ముంపు నుంచి శాశ్వత పరిష్కారం కావాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూం

-మొదటిపేజీ తరువాయి

వివరించేవిధంగా నెక్లెస్‌రోడ్డులో ‘మూసీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్’ ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి సూచించారు. అక్కడే మూసీ ప్రాజెక్టుపై ప్రజల అభిప్రాయాల్ని స్వీకరించాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ఉన్నతాధికారులు నర్సింహారెడ్డి, గౌతమి, సర్ఫరాజ్ అహ్మద్, మాణిక్‌రాజ్ పాల్గొన్నారు.

**భూముల బదలాయింపు ప్రక్రియే కీలకం**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ నది సుందరీకరణ, పునరుజ్జీవన ప్రాజెక్టు అభివృద్ధి పనుల్లో మరో కీలక ముందగుడు పడిన విషయం తెలిసిందే. హైదరాబాద్? నగరంలోని బాపుఘాట్ వద్ద అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించనున్న ‘గాంధీ సరోవర్ ప్రాజెక్ట్?’ కోసం 83 ఎకరాల భూమిలివ్వడానికి రక్షణశాఖ ఇటీవలే అంగీకరించింది. గోల్కొండ ఆర్టిలరీ పరిధిలోని రూ.533 కోట్ల విలువైన భూముల బదలాయింపు ప్రక్రియకు ఓకే చెప్పింది. ఈ నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్?నాథ్? సింగ్, భారత ఆర్మీకి ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భూముల బదలాయింపు కీలక మైలు రాయి అని ఆయన అభివర్ణించారు. మూసీనదిని నిరంతరం మంచినీటి ప్రవాహంతో ఉండేవిధంగా పునరుజ్జీవం కల్పించడంతో పాటు నది పరీవాహక ప్రాంతాన్ని సంపద సృష్టించే ఆర్థిక నడవాగా, పర్యావరణ, సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని రేవంత్‌రెడ్డి పేర్కొన్న విషయం తెలిసిందే.

**పచ్చజెండా ఊపిన రక్షణశాఖ**

రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన మొదటి దశ మూసీ పునరుజ్జీవ పనుల్లో గాంధీ సరోవర్ ప్రాజెక్టు ముఖ్యమైనది. బాపూఘాట్ త్రివేణి సంగమం వద్ద 200 ఎకరాల్లో ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలని సర్కారు నిర్ణయం తీసుకుంది. అందుకోసం ప్రైవేటు భూములతో పాటు గోల్కొండ ఆర్టిలరీ సెంటర్? సంబంధించిన భూములు కూడా అవసరమయ్యాయి. భూ సేకరణకు ఒప్పించేందుకు సీఎం రేవంత్?రెడ్డి పలు దఫాలుగా రక్షణశాఖతో సంప్రదింపులను కూడా జరిపారు. మూసీ నది పరీవాహక ప్రాంత అభివృద్ధి సంస్థ (ఎంఆర్?డీసీఎల్?) కూడా రక్షణ శాఖకు దీనిపై లేఖలు రాసింది. దీనికి స్పందించిన రక్షణశాఖ ఈ సంవత్సరం మార్చిలో ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో గాంధీ సరోవర్? కోసం తెలంగాణ సర్కారు కోరుతున్న భూములను పరిశీలించారు. ఆ సమయంలోనే ప్రభుత్వం అడిగిన 83.814 ఎకరాలకు ఇవ్వడానికి రక్షణశాఖ పచ్చజెండాను ఊపింది.

## వీబీజీ రామ్‌జీ చట్టాన్ని అంగీకరించేది లేదు

-మొదటిపేజీ తరువాయి

వీబీ–జీ రామ్‌జీ చట్టంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ ప్రజాసంఘాల ప్రతినిధులతో సచివాలయంలో సమావేశమైంది. మంత్రి సీతక్క సమావేశానికి హాజరుకాగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

**కర్ణాటక, కేరళం ముఖ్యమంత్రులను సంప్రదించి**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ రాష్ట్రాల అధికారాలను హరిస్తున్న వీబీ–జీ రామ్ జీ చట్టం సమాఖ్య స్ఫూర్తిపై జరుగుతున్న ప్రత్యక్ష దాడిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు. గ్రామీణాభివృద్ధిపై రాష్ట్రాల పాత్రను నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతోనే కేంద్రం ఈ చట్టాన్ని తీసుకొస్తోందని మంత్రి ఆరోపించారు. కర్ణాటక, కేరళం ముఖ్యమంత్రులను సంప్రదించి ఉమ్మడి న్యాయపరమైన, రాజకీయ కార్యాచరణ ఖరారు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించినట్లు ఉత్తమ్ వెల్లడించారు.

**200 రోజుల హామీ ఉపాధి కల్పించాలి**

తెలంగాణ రాష్ట్రం సొంతంగా ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావాలని సమావేశంలో పాల్గొన్న దాదాపు 20 పౌరసంఘాలు సూచించాయని మంత్రి తెలిపారు. అరవై రోజుల ఉపాధి పరిమితిని పూర్తిగా వ్యతిరేకిస్తూ ప్రతీ గ్రామీణ కుటుంబానికి కనీసం 200 రోజుల హామీ ఉపాధి కల్పించాలని, చట్టబద్ధ కనీస వేతనాలు చెల్లించాలని పౌరసంఘాలు కోరుతున్నాయని తెలిపారు. కేంద్రం ప్రతిపాదించిన 60:40 నిధుల భాగస్వామ్యం తెలంగాణపై వేల కోట్ల రూపాయల అదనపు భారం మోపే ప్రమాదం ఉందని, ఈ అంశాన్ని రాష్ట్ర న్యాయశాఖ క్షుణ్ణంగా పరిశీలిస్తోందన్నారు. పనితీరు బాగున్న రాష్ట్రాలను శిక్షిస్తూ, వెనుకబడిన రాష్ట్రాలను ప్రోత్సహించేలా కేంద్రం రూపొందించిన నిధుల కేటాయింపు విధానం అన్యాయమని మంత్రి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి సమగ్ర సూచనలు పంపినప్పటికీ, వాటిని పూర్తిగా విస్మరించడం బాధాకరమని అన్నారు. సమావేశంలో పంచాయతీ రాజ్ ప్రత్యేక కార్యదర్శి దానకిశోర్, పంచాయతీ రాజ్ కమిషనర్ దివ్య తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో తెలంగాణకు స్థలం కరువు

**హైదరాబాద్ :** దేశ రాజధానిలో తెలంగాణకు కేరాఫ్ లేకుండా పోతోందా? ప్రస్తుతం ఏపీ మంచితనం మీద ఆధారపడాల్సి వస్తోందా? వాళ్ళు ఎప్పుడు ఖాళీ చేయమంటారోనని తెలంగాణ అధికారులు కంగారు పడుతున్నారా? ఏ విషయంలో అంత టెన్షన్ పడుతున్నారు? రాష్ట్ర విభజన జరిగిన 12 ఏళ్ళ తర్వాత కూడా ఆ సమస్యలు ఎందుకు వస్తున్నాయి? ఢిల్లీలో తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకకు నిర్మాణానికి అడ్డుపడుతున్నదేంటి? ఢిల్లీలో తెలుగోళ్ళకు కేరాఫ్ ఆంధ్ర భవన్. సెంట్రల్ ఢిల్లీలో అదీ, ఇండియా గేట్‌కు అత్యంత దగ్గరగా ఉన్న ఈ బిల్డింగ్ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఓ వెలుగు వెలిగింది. అయితే విభజన తర్వాత ఆస్తుల పంపకాల్లో భాగంగా ఆంధ్ర భవన్ ను తాత్కాలికంగా విడగొట్టుకుని ఒకే బిల్డింగ్‌లో రెండు రాష్ట్రాలు అడ్మినిస్ట్రేషన్‌ను కొనసాగిస్తున్నాయి. అందుకే ప్రస్తుతం ఢిల్లీలోని ఈ భవన్‌ను చూస్తే గమ్మత్తుగా కనిపిస్తోందని అంటుంటారు చాలామంది. దీనికి ఒకవైపు ఆంధ్ర , మరో వైపు తెలంగాణ అని పక్క పక్కనే బోర్డ్స్ కనిపిస్తూ ఉంటాయి. పైగా రెండు రాష్ట్రాల ఢిల్లీ భవన్స్ ఒకే బిల్డింగ్‌లో ఉండడంతో వాళ్ళని వీళ్లు, వీళ్లని వాళ్ళు? మెయింటెనెన్స్‌ను పూర్తిగా గాలికొదిలేశారు. దాంతో ఘనంగా చెప్పుకోవాల్సిన ఆంధ్ర, తెలంగాణ భవన్లు ప్రస్తుతం గందరగోళంగా కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో సెక్రటేరియెట్‌కు ఎంతటి ప్రాముఖ్యత ఉంటుందో, ఢిల్లీలో ఉండే రాష్ట్రాల భవన్లకు అంత ఇంపార్టెన్స్ ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వారధిలా? ఢిల్లీలో రెసిడెంట్ కమిషనర్లు, ప్రోటో కాల్ అధికారులు ఉంటారు. ముఖ్యమంత్రి, చీఫ్ సెక్రటరీ, ఉన్నతాధికారులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు సైతం ఢిల్లీ ట్రిప్‌కు వచ్చినప్పుడు భవన్లోనే బస చేస్తూ ఉంటారు. ఈ క్రమంలో?. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక, భవన్ విభజనపై క్లారిటీ వచ్చింది, పంపకాలు జరిగాయి. ప్రస్తుతం ఉన్న బిల్డింగ్ మొత్తం ఆంధ్ర వాటా కింద వెళ్ళింది. ఆ ఒప్పందం ప్రకారం పటౌడీ హౌజ్‌లో ఉన్న ఖాళీ స్థలంలో తెలంగాణ భవన్ నిర్మాణం జరగాలి.కానీ? నిర్మాణం ఆలస్యం అవుతూ వస్తోంది. నిజం చెప్పాలంటే ప్రస్తుతం ఆంధ్ర భవన్‌లోనే తెలంగాణ భవన్ కొనసాగుతోంది. ఇది ఇలాగే ఉంటే ఏదో ఒకరోజున ఆంధ్ర వాళ్ళు ఖాళీ చేసి పొమ్మంటే మా పరిస్థితి ఏంటంటూ తెలంగాణ అధికారులు టెన్షన్ పడుతున్నారట. ఢిల్లీ భవన్ విభజన తర్వాత ఏపీకి 11.5 ఎకరాలు, తెలంగాణకు 8.2 ఎకరాలను కేటాయించారు, విభజన ప్రక్రియ మొత్తం కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో జరిగింది. ప్రస్తుతం ఢిల్లీలో తెలుగు రాష్ట్రాలకు ఉన్న స్థలం 19.7 ఎకరాలు. దాని విలువ 9వేల 913.505 కోట్లు ఉంటుంది. ఇది కూడా కేంద్ర హోంశాఖ చెప్పిన లెక్కే. వాస్తవానికి ఢిల్లీలో బహుళ అంతస్తుల నిర్మాణం కట్టాలంటే ప్రాసెస్ చాలా పెద్దది. మొదట ప్లాన్ రెడీ చేసి అనుమతులను కేంద్రం నుంచి తీసుకోవాల్సి ఉంటుంది. దాని ప్రకారం ఇప్పటికే ప్లాన్ సిద్ధం చేసుకున్న తెలంగాణ సర్కార్ నిధులు కేటాయించి.. నిర్మాణం కోసం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కానీ? ఆ విషయంలో ఆలస్యం అవుతోంది. దాంతో? దేశ రాజధానిలో రాష్ట్రానికి కేరాఫ్‌గా నిలవాల్సిన భవనం లేకపోవడం ఇబ్బందిగా మారుతోంది. రాష్ట్రం నుంచి వచ్చే రాజకీయ నాయకులకు, అధికారులకు , సామాన్యులకు , టూరిస్టులకు కూడా ఇబ్బంది కలుగుతోంది.. మరోపక్క ఏపీ ప్రభుత్వం మాత్రం తన వాటాలోని 11.5 ఎకరాల్లో రూ.124.5 కోట్లతో కొత్త ఏపీ భవన్ నిర్మాణానికి సిద్ధమవుతోంది. అందుకోసం ఏపీ కేబినెట్ పచ్చజెండా ఊపింది కూడా. వాళ్ళు వెళ్ళిపొమ్మని ఖాళీ చేయించే పరిస్థితి రాకముందే తెలంగాణ భవన్‌కు పునాదులు వెయ్యాలని కోరుకుంటున్నారు ఇక్కడి అధికారులు.

# మైత్రీ మూవీ మేకర్స్‌తో నవీన్ పోలిశెట్టి పాన్ ఇండియా ప్రాజెక్ట్!



టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నవీన్ పోలిశెట్టి తన తదుపరి క్రేజీ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించేందుకు సర్వం సిద్ధం చేసుకున్నాడు. 'అనగనగా ఒక రాజు' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, వంద కోట్ల క్లబ్‌లో చేరి తన మార్కెట్ స్టామినాను నిరూపించుకున్న నవీన్.. ఏమాత్రం ఆలస్యం చేయకుండా తన కొత్త సినిమాను లైన్లో పెట్టాడు. టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ అయిన మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతుంది. నవీన్ పోలిశెట్టి మార్కెట్ పరిధిని దృష్టిలో ఉంచుకుని ఈ కలయికపై మైత్రీ సంస్థ చాలా నమ్మకంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రాకముందే నవీన్ పోలిశెట్టి సోషల్ మీడియా వేదికగా చేసిన ఒక వినూత్న ప్రమోషన్ ప్రస్తుతం నెట్టింట సంచలనంగా మారింది. సినీ ఇండస్ట్రీలోని నలుగురు టాప్ కమర్షియల్ డైరెక్టర్స్ ప్రశాంత్ నీల్, సుకుమార్, లోకేష్ కనగరాజ్, మరియు రిషబ్ శెట్టిలతో కలిసి దిగిన ఒక అదిరిపోయే ఫన్నీ రీల్‌ను ఆయన షేర్ చేశాడు. ఈ దర్శకుల సినిమాల బాక్సాఫీస్ వసూళ్లను ఉద్దేశిస్తూ.. దీనిని తన కెరీర్‌లోనే అత్యంత ఖరీదైన 'రూ. 5000 కోట్ల ఫ్రేమ్' అని నవీన్ చమత్కరించాడు. ఈ వైరల్ వీడియో ద్వారా మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో తన తదుపరి చిత్రం రాబోతోందని నవీన్ క్లారిటీ ఇచ్చాడు. దీనికి స్పందనగా మైత్రీ మూవీ మేకర్స్ కూడా నవీన్‌ను తమ ప్రొడక్షన్ ఫ్యామిలీలోకి ఆహ్వానిస్తూ.. ఒక ఫుల్-ఆన్ ఎంటర్‌టైనర్ లోడింగ్ అవుతోందని వెల్లడించింది. అయితే ఈ సరికొత్త ప్రాజెక్ట్‌ను పూర్తి స్థాయి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించనున్నారు. 'సైరన్' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న తమిళ దర్శకుడు ఆంటోనీ భాగ్యరాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నట్లు సినీ వర్గాల్లో గట్టి ప్రచారం సాగుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ ఈ కాంబినేషన్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. ప్రస్తుతం స్క్రిప్టింగ్, ప్రీ-ప్రొడక్షన్ పనులను వేగవంతం చేసిన చిత్ర బృందం, త్వరలోనే షూటింగ్‌ను ప్రారంభించి, వచ్చే ఏడాది ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ప్లాన్ చేస్తోంది. నవీన్ పోలిశెట్టి అద్భుతమైన కామిక్ టైమింగ్, ఆంటోనీ భాగ్యరాజ్ టేకింగ్, మరియు మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువల కలయికలో రాబోతున్న ఈ చిత్రంపై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు మరియు నటీనటుల అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడనుంది.

# బాలయ్యను పక్కనపెట్టిన బోయపాటి.. సూర్యతో పాన్ ఇండియా యాక్షన్ మూవీకి గ్రీన్ సిగ్నల్?



టాలీవుడ్‌లో మాస్ యాక్షన్ సినిమాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన దర్శకుడు బోయపాటి శ్రీను తన తదుపరి ప్రాజెక్ట్‌తో మరోసారి చర్చల్లో నిలిచారు. నందమూరి బాలకృష్ణతో వరుస బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన బోయపాటి, ఇప్పుడు కోలీవుడ్ స్టార్ హీరో సూర్యతో భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు సిద్ధమవుతున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. బోయపాటి శ్రీను కెరీర్‌లో అత్యంత విజయవంతమైన కాంబినేషన్ అంటే బాలకృష్ణతో చేసిన సినిమాలే. వీరిద్దరి కలయికలో వచ్చిన 'సింహా', 'లెజెండ్', 'అఖండ' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాలను నమోదు చేశాయి. ముఖ్యంగా బాలయ్యను మాస్ అవతార్‌లో చూపించడంలో బోయపాటి తనదైన శైలిని ప్రదర్శించారు. ఈ చిత్రాలు ప్రేక్షకులను అలరించడమే కాకుండా, టాలీవుడ్‌లో ఈ కాంబినేషన్‌కు ప్రత్యేకమైన క్రేజ్‌ను తీసుకొచ్చాయి. అయితే బాలకృష్ణ మినహా ఇతర స్టార్ హీరోలతో బోయపాటి తెరకెక్కించిన కొన్ని చిత్రాలు ఆశించిన స్థాయిలో విజయాలు సాధించలేకపోయాయి. దీంతో తన తదుపరి ప్రాజెక్ట్ విషయంలో బోయపాటి మరింత జాగ్రత్తగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం, తమిళ స్టార్ హీరో సూర్య కోసం బోయపాటి శ్రీను ఒక పవర్‌ఫుల్ యాక్షన్ కథను సిద్ధం చేశారట. ఇటీవల ఈ కథను సూర్యకు వినిపించగా, ఆయన కథపై సానుకూలంగా స్పందించినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. సూర్య నటనకు బోయపాటి మాస్ ఎలివేషన్స్, హై వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు జత అయితే ప్రేక్షకులకు కొత్త అనుభూతి కలిగే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను తెలుగు, తమిళంతో పాటు పలు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో రూపొందించే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఉత్తరాది ప్రేక్షకులను కూడా ఆకట్టుకునేలా కథ, యాక్షన్ ఎలిమెంట్స్‌ను రూపొందిస్తున్నారని సమాచారం. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు ప్రారంభమైనట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడాల్సి ఉంది. ఇటీవల సూర్య నటించిన చిత్రాలు మంచి విజయాలను అందుకుంటున్నాయి. ఆయన ప్రస్తుతం వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమా ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక బోయపాటి-సూర్య కాంబినేషన్ నిజమైతే, అది దక్షిణాది సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌లలో ఒకటిగా నిలిచే అవకాశం ఉంది. సూర్యతో బోయపాటి సినిమా గురించి ప్రస్తుతం పరిశ్రమలో విస్తృతంగా చర్చ జరుగుతున్నప్పటికీ, చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ కాంబినేషన్ నిజమైతే బోయపాటి శ్రీను మరోసారి మాస్ యాక్షన్ దర్శకుడిగా తన సత్తా చాటుకునే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# అల్లు అర్జున్ అట్లీ 'రాకా'లో రష్మిక మందన్న.. విలన్ పాత్రలో శ్రీవల్లి?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'రాకా' గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో ఒక క్రేజీ అప్‌డేట్ తెగ హల్‌చల్ చేస్తోంది. 'పుష్ప', 'పుష్ప 2' చిత్రాలతో ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసిన అల్లు అర్జున్, రష్మిక మందన్న హిట్ కాంబో ఈ సినిమాతో మరోసారి రిపీట్ కాబోతున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో బలమైన వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈసారి వీరిద్దరి కాంబినేషన్ మరింత విభిన్నంగా ఉండబోతోందని సమాచారం. ఇప్పటివరకు బన్నీతో కేవలం రొమాన్స్ చేసిన రష్మిక, ఈ సినిమాలో సరికొత్తగా నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతుందని టాక్ నడుస్తోంది. కథను పూర్తిగా మలుపు తిప్పే ఒక కీలకమైన పాత్ర కోసం దర్శకుడు అట్లీ ఆమెను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ముంబైలో జరుగుతున్న భారీ యాక్షన్ షెడ్యూల్‌లో రష్మిక కూడా జాయిన్ అయినట్లు బాలీవుడ్ వర్గాల సమాచారం. 'పుష్ప' సిరీస్ బ్లాక్‌బస్టర్ హిట్ అవ్వడంతో అల్లు అర్జున్‌కి రష్మిక ఒక 'లక్కీ చార్మ్' అని, అందుకే ఆమెను ఈ ప్రాజెక్ట్‌లోకి తీసుకున్నారని ఫ్యాన్స్ భావిస్తున్నారు. కాగా, ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె ప్రధాన నాయికగా నటిస్తుండగా, రష్మికతో పాటు మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ కూడా కీలక పాత్రలు పోషిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుక్ ఖాన్ కూడా ఈ సినిమాలో ఒక పవర్‌ఫుల్ క్యామియో రోల్‌లో మెరవనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రేజీ తారాగణంతో అంచనాలను పెంచేస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై చిత్ర యూనిట్ నుండి త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

## సొంత అపార్ట్‌మెంట్ ఖాళీ చేయనున్న సల్మాన్ ఖాన్.. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులే కారణం



బాలీవుడు సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ తనతోపాటు కుటుంబ సభ్యుల భద్రత విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన ఉంటున్న ముంబై, బాంద్రాలోని గెలాక్సీ లగ్జరీ అపార్ట్‌మెంట్‌ను ఖాళీ చేయాలని నిర్ణయించారు. తనకు మరింత భద్రత కల్పించే కొత్త బిల్డింగులోకి మారబోతున్నారు. దాదాపు 50 ఏళ్లుగా ఉంటున్న ఇంటిని విడిచిపెట్టబోతున్నారు. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి తరచూ బెదిరింపులు, తన ఇంటివద్ద కాల్పుల నేపథ్యంలో సల్మాన్ ఖాన్ కొత్త ఇంటిలోకి మారాలని నిర్ణయించుకున్నారు. సముద్రం ఎదురుగా, ఆరంతస్తుల బిల్డింగ్ నిర్మాణానికి ప్రభుత్వ అనుమతులు కూడా లభించాయి. మహారాష్ట్ర కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఈ నెల 16న అనుమతులు మంజూరు చేసింది. దీంతో బాంద్రాలోని చింబాయ్ ప్రాంతంలో త్వరలోనే ఇంటి నిర్మాణం ప్రారంభం కానుంది. ఈ ఇంటి నిర్మాణం పూర్తైన తర్వాత ఆయన గెలాక్సీ అపార్ట్‌మెంట్ వదిలి ఇక్కడికి వస్తారు. సల్మాన్ తాను ప్రస్తుతం ఉంటున్న గెలాక్సీ అపార్ట్‌మెంట్ ఏరియాలో 1974 నుంచి ఉంటున్నారు. దీనికి సమీపంలోనే కొత్త అపార్ట్‌మెంట్ నిర్మించబోతున్నారు. ఇక్కడ సల్మాన్ తనతోపాటు కుటుంబ సభ్యులతో ఇక్కడే ఉండబోతున్నారు. కొత్త ఇల్లు 1,014 చదరపు మీటర్లలో ఉండనుంది. గ్రౌండ్ ఫ్లోర్, స్టిల్ట్ పార్కింగ్ కాకుండా మరో ఆరు ఫ్లోర్లతో దీన్ని నిర్మించనున్నారు.

# దసరా బరిలో వెంకీమామ.. 'ఆదర్శ కుటుంబం' విడుదల తేదీ ఖరారు!

విక్టరీ వెంకటేష్, స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'ఆదర్శ కుటుంబం' విడుదల తేదీ అధికారికంగా ఖరారైంది. వెంకటేష్ కెరీర్‌లో 77వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను గాంధీ జయంతి సందర్భంగా, అక్టోబర్ 2వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ మేరకు "ప్రతి కుటుంబం గుర్తుపెట్టుకోవాల్సిన తేదీ.. అక్టోబర్ 2న ఆదర్శ కుటుంబం తలుపులు తెరుచుకోబోతున్నాయి" అంటూ మేకర్స్ ఒక ప్రత్యేక ప్రకటనను విడుదల చేశారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో వెంకటేష్ సరసన కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు), వంశీ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తుండగా, ప్రఖ్యాత ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే పి.ఎస్. వినోద్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. వెంకటేష్, త్రివిక్రమ్ కాంబోలో వస్తున్న మొదటి పూర్తి స్థాయి చిత్రం కావడంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మరియు ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223